కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 05, జూన్ 2025 16 పేజీలు




# ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలి : కలెక్టర్ పమేలా సత్పతి

16లో

# మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో గందరగోళం

-నర్సులు, నర్సింగ్ సూపరింటెండెంట్ మధ్య ఘర్షణ

- కలెక్టర్‌కు పిర్యాదు చేసిన నర్సింగ్ సూపరింటెండెంట్

- ఆసుపత్రి సూపరింటెండెంట్ కు పిర్యాదు చేసిన మేల్, ఫిమేల్ నర్సులు

16లో



















# శిశు మరణాలు తగ్గించడాన్ని వైద్య ఆరోగ్య , మహిళా శిశు సంక్షేమ, అనుబంధ శాఖలు సవాల్ గా తీసుకోవాలి





## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ .ప్రతినిధి .ప్రభాతవార్త.** జూన్ 4బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నల్గొండ డివిజన్లలో సంభవించిన శిశు మరణాలపై నిర్వహించిన సమీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ఈ విషయంలో అన్ని శాఖలు,వారి ప్రతినిధులు చిత్తశుద్ధితో కృషి చేయాలని పిలుపునిచ్చారు. శిశు మరణాలను తగ్గించేందుకు ఆస్కారమున్న ప్రతి కేసు విషయంలో మొదటి నుండి కృషి చేయాలని, ఒక శిశువుని కాపాడడం వల్ల ఒకరి జీవితాన్ని రక్షి ంచిన వారమవుతామని అన్నారు. ఈ బాధ్యతను ఒక ఉద్యోగిగా కాకుండా, ఒక మనిషిగా ఇతరుల ప్రాణాలు రక్షి ంచే అవకాశం మనకు దక్కడం అదృష్టంగా భావించి పని చేయాలని చెప్పారు . మరణాలను తగ్గించేందుకు మహిళ గర్భం దాల్చినప్పటి నుండి శిశువు పుట్టిన తర్వాత ఒక సంవత్సరం వరకు నిరంతరం పరీక్షలు నిర్వహిస్తూ, పర్యవేక్షి స్తూ తల్లి, బిడ్డ ఆరోగ్యాన్ని పరిరక్షి ంచాలన్నారు.మొదటి కానుపుకే కాకుండా రెండు, మూడు ఎన్ని కాన్పులైనా సరే తప్పనిసరిగా ఈ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు .జిల్లాలో శిశు మరణాలు సంభవించ కుండా ఉండేందుకు గాను జిల్లా యంత్రాంగం తరఫున అవసరమైన పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని, ప్రత్యేకించి శిశు మరణాలు తగ్గించడంలో వైద్యాధికారులు, ఆశ అంగన్వాడీ ల బాధ్యత ఎక్కువగా ఉంటుందని, సాధ్యమైనంత వరకు శిశు మరణాలు లేకుండా చూసుకోవాలని అన్నారు. ఎక్కడైనా కుటుంబ సమస్యలు ఉన్నట్లయితే ఈ కేసులను సిసిఎంబి, టిఫ్ఫా పరీక్షలకు పంపించాలని తెలిపారు.భవిత కేంద్రాల ద్వారా మానసిక వైకల్యం కలిగిన , విభిన్న సామర్థ్యాలు కలిగిన పిల్లలకు అందించే సేవలపై జిల్లా కలెక్టర్ సమీక్షి స్తూ జిల్లాలో సుమారు 700 మంది పిల్లలు మానసిక వైకల్యంతో బాధపడుతున్నారని, జన్యుపరమైన లోపాల వల్ల కొంతమంది మానసిక వికలాంగులుగా జన్మిస్తే, మరికొందరు పుట్టిన తర్వాత వైకల్యం , మానసిక వైకల్యం, ఇతర వ్యాధులకు గురవుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన భవిత కేంద్రాల ద్వారా వారి మానసిక వైకల్యానికి చికిత్స అందించడంతో పాటు, వారిని అందరిలా తీర్చిదిద్దడంలో భాగంగా భవిత కేంద్రాల నిర్మాణం చేపట్టడం జరిగిందని, జిల్లాలో ప్రతి మండలానికి ఒక భవిత కేంద్రాన్ని నిర్మిస్తున్నా మని, మానసిక వికలాంగుల వికలాంగతను దృష్టిలో ఉంచుకొని వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం, వారి ప్రత్యేక అవసరాలు దృష్టిలో పెట్టుకుని మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నా మని తెలిపారు. గర్భధారణ సమయంలోనే కొన్ని లోపాలు ఉంటున్నాయని, మానసిక వైకల్యంతో పుట్టిన వారి మానసిక వికాసానికి చికిత్స చేయడం ఒక ఎత్తయితే, అసలు వారు ఇలాంటి మానసిక వైకల్యానికి గురి కాకుండా చూడాల్సిన బాధ్యత వైద్య ,శిశు సంక్షేమ శాఖల పై ఉందని అన్నారు. ఇందులో భాగంగా విద్యార్థి దశ నుండి విద్యార్థినులకు అన్ని విషయాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. జూన్ 12 నుండి జిల్లా వ్యాప్తంగా ఒక షెడ్యూల్ ను స్పందించి ఈ షెడ్యూల్ ప్రకారం ఆశ ,అంగన్వాడీ, సైన్సు టీచర్లు పాఠశాలల్లోని విద్యార్తినిలకు అవగాహన కల్పించాలని చెప్పారు . శుక్రవారం లోగా జాబితా తయారు చేసి సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆమె ఆదేశించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నల్గొండ, మిర్యాలగూడ డివిజన్ల లో సంభవించిన శిశు మరణాలపై కేసుల వారీగా సమీక్ష నిర్వ హించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, జిల్లా ఏరియా ఆస్పత్రిల కోఆర్డినేటర్ డాక్టర్ మాత్రు నాయక్

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు: కలెక్టర్ ఇలా త్రిపాఠి

**పెద్దవూర జూన్ 4 ప్రభాత వార్త**

అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు .భూ భారతి చట్టం అమలులో భాగంగా ఈ నెల 3 నుండి 20 వరకు జిల్లాలోని అన్ని రెవిన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతున్నదని, రైతులు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ సదస్సులో సాదా బైనామాలు, పెండింగ్ మ్యుటేషన్ లు, సక్సేషన్స్ విస్తీర్ణంలో తప్పొప్పుల సవరణ,భాగ పంపిణీ ,తదితర అన్ని రకాల సమస్యలు పరిష్కరించు కోవచ్చని, అందుకే ఈ సదస్సులను నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించే విషయాలను రెవిన్యూ అధికారులు ప్రత్యేకించి తహసీల్దార్ ముందుగానే ఆయా గ్రామాలలో టాం, టాం వేయించి ప్రజలందరికీ తెలియ జేయాల్సిందిగా కోరారు . రెవెన్యూ సదస్సుల నిర్వహణ లో భాగంగా బుధవారం ఆమె నల్గొండ జిల్లా, పెద్దవూర మండలం వెలమ గూడ లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించడమే కాకుండా, వారితో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలకు పరిష్కారం, న వ రా ధా నా ల న ం తెలియజేశారు. సుమారు 70 వరకు దరఖాస్తులు సమర్పించగా, వీటిలో సాదా బైనామాలు,



పెండింగ్ మ్యుటేషన్లు , సక్సేషన్ల కరెక్షన్ ,భాగ పంపిణీ, శివాయ్ జమేదార్, పట్టా పాస్ బుక్ లో తప్పుల సవరణకు సంబంధించి ఎక్కువగా వచ్చాయి .సదస్సుకు వచ్చిన రైతులు, ప్రజలతో కలెక్టర్ మాట్లాడుతూ పాసుబుక్ లలో ఏవైనా తప్పులు ఉంటే సవరించుకోవచ్చుని ,చిన్నచిన్న పొరపాట్లను సరిదిద్దుకోవచ్చని తెలిపారు. లావుణి పట్టా భూములు పట్టా చేయడం కుదరదని, అదేవిధంగా ప్రభుత్వ భూములు కొన్న వారికి రెగ్యులరైజేషన్ చేయడం జరగదని, జిల్లా కలెక్టర్ పరిధిలో ఉన్న వాటిని మాత్రమే రెవెన్యూ సదస్సులలో పరిష్క రించడం జరుగుతుందని తెలిపారు. ఇనాం భూముల ఓ ఆర్సి, డాక్యుమెంట్లు లేని భూములు తదితర భూముల గురించి తెలిపారు. రైతులు తప్పనిసరిగా వారి భూమికి సంబంధించిన కాగితాలను కలిగి ఉంటే సులభంగా పట్టా అవుతుందని ,పట్టాలు పొందడం వల్ల రైతులకు ప్రభుత్వం నుండి వచ్చే లాభాలన్నింటినీ పొందవచ్చని, ప్రత్యేకించి రైతు బంధు, రైతు బీమా, బ్యాంకు రుణాలు వంటివి తీసుకోవచ్చని తెలిపారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని వారికి సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించు కోవాలని విజ్ఞప్తి చేశారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ ,పెద్దవూర తహసిల్దార్ శ్రీనివాసరావు ,ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి,హాబీబ్ అలీ, తదితరులు ఈ సదస్సుకు హాజరయ్యారు .

# డిండి ఐ.టి.ఐలో ఖాళీ సీట్ల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**డిండి, జూన్ 4, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఐ.టి.ఐ డిండి / ఎటిసి లో కోప, డ్రాట్స్ మెన్ సివిల్, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, స్టెనోగ్రఫీ (ఇంగ్లిష్), వెల్డర్ మరియు కొత్త అడ్వాన్స్ కోర్సులు అనగా మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్), ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్స్, అడ్వాన్స్డ దివిది మెసినింగ్ టెక్నిసియన్ మరియు మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ ట్రేడ్ల యందు మొదటి విడత సీట్ల భర్తీ కొరకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డిండి ఐటిఐ ప్రిన్సిపాల్ వీరవల్లి రాధాకృష్ణ తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులై, పద్నాలుగు సంవత్సరముల వయస్సు పైబడిన అడ్మిషన్ కొరకు జూన్ 21 వరకు దరఖాస్తు చేసుకోవలసిం దిగా కళాశాల ప్రిన్సిపాల్ వీరవల్లి రాధా కృష్ణ తెలిపారు. రిజిస్ట్రేషన్ కొరకు ఎస్ఎస్సి మేమో, 4 నుండి 10 తరగతి వరకు బోనఫైడ్, కుల ధృవీకరణ పత్రములు, ఈమెయిల్ ఐ.డి., ఫోన్ నెంబర్, మరియు ఫోటోతో ఇంటర్నెట్ లో దరఖాస్తు చేసుకోవలసిందిగా సూచించారు.

# వ్యాధులతో బాధపడేవారికి చికిత్స ద్వారా సహాయం చేసేందుకు ముందుకు రావాలి

## ఈసీఐఎల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ ను కోరిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ. ప్రభాతవార్త .జూన్ం 4** బుధవారం ఈసీఐఎల్ కి చెందిన చీఫ్ మెడికల్ ఆఫీసర్ వేణుబాబు, హెచ్ ఆర్ మేనేజర్ దుర్గా ప్రసాద్ లు జిల్లా కలెక్టర్ ను జిల్లా కలెక్టర్ చాంబర్లో కలిసి సామాజిక బాధ్యత కింద దివ్యాంగు లకు బ్యాటరీ ఆపరేటెడ్ మోటార్ సైకిళ్ళు, కృత్రిమ అవయ వాలు, వినికిడి యంత్రాలు, మూడు చక్రాల సైకిళ్ల వంటివి తాము పంపిణీ చేస్తున్నామని, నల్గొండ జిల్లాకు 100 బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిల్స్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ కు వివరించారు . దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ జిల్లాలో సుమారు 52 వేల మంది విభిన్న సామర్థ్యాలు (దివ్యాంగులు) కలిగిన వారు ఉన్నారని, ఇందులో గతంలో ఫ్లోరైడ్ వ్యాధికి గురైన వారితో పాటు, మానసిక వికలత్వం కలిగిన వారు



, నరాల బలహీనత ఉన్న వారు,700 మంది చిన్నారులు మానసిక వికలత్వంతో బాధపడుతున్న వారు అలాగే కదలలేని పరిస్థితిలో మంచానికే పరిమితమైన వారున్నారని తెలిపారు. దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ సైకిళ్ల తో పాటు, సీటీ స్కాన్, ఎంఆర్ స్కానింగ్ యంత్రాలు, అవసరమైన ఐ ఈ సి మెటీరియల్, అలాగేచికిత్సకు సంబంధించిన సహాయాన్ని చేయాలని కోరారు .దేవరకొండ, మిర్యాలగూడ లలో మారుమూల గిరిజన ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయని , ఇక్కడి ప్రజలువైద్యానికై అటవీ ప్రాంతం నుండి దేవరకొండ ,మిర్యాలగూడ, నల్గొండ లకు రావాల్సిన వస్తున్నదని,లంబాడ ,చెంచు గూడెంలలో సహాయం అవసరం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఎంతోమంది యుక్తవయసు బాలికలు జిల్లాలో రక్తహీనతతో బాధ పడుతున్నారని, రక్తహీనతను తగ్గించేందుకు వారిని చైతన్యవంతులను చేసే విషయంలో ఐ ఈ సి సామాగ్రిని అందిస్తే బాగుంటుందని చెప్పారు. ఇందుకు చీఫ్ మెడికల్ ఆఫీసర్ వేణుబాబు స్పందిస్తూ దివ్యాంగుల అవసరాలపై ప్రత్యేకంగా ప్రతిపాదనలు రూపొందించి తమకు సమర్పించాలని ,గతంలో ఇతర జిల్లాలలో రక్తహీనతను తగ్గించేందుకు తాము కృషి చేశామని, బేస్ లైన్ సర్వే చేసిన తర్వాత రిపోర్ట్ ను సమర్పిసా_్తమని తెలిపారు .ఈ సమావేశంలో సిడిపిఓ హరిత, జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయం ప్రోగ్రాం అధికారి నాగిరెడ్డి తదితరులు హాజరయ్యారు

# మండల బిజెపి శాఖ ఏకగ్రీవ ఎన్నిక

**.చింతపల్లి, జూన్ 4 ప్రభాత వార్త:** మండల బిజెపి శాఖ ఎన్నికల కమిటీని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, మండల పార్టీ అధ్యక్షుడు సముద్రాల నగేష్ తో కలిసి బుధవారం ప్రకటించారు. మండల బిజెపి ఉపాధ్యక్షులుగా గొట్టి పర్వతాలు, కేతావత్ సతీష్ నాయక్, క్రాంతి రెడ్డి, కొడిదాల శీను, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నం శేఖర్, గొడుగు శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శులుగా మాదారం శ్రీరాములు,గుర్రం ధనలక్ష్మి ్మ, ముడిగ పార్వతమ్మ, నిమ్మ నరసింహ, కోశాధికారిగా పున్న లావణ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. కమిటీతో పాటు 30 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని వారన్నారు. మండల కమిటీ లో ఉన్న సభ్యులంతా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.



# దోపిడీ దొంగల అరెస్ట్

## - 9 గ్రాముల బంగారం, ఆటో, రెండు సెల్‌ఫోన్ల స్వాధీనం - ఇద్దరు దొంగలను రిమాండ్‌కు తరలింపు



వేములవాడ, ప్రభాతవార్త:

24గంటల్లోనే దోపిడీ కేసును వేములవాడ పట్టణ పోలీసులు ఛేధించారు. ఓ మహిళను మాయ మాటలు చెప్పి బెదిరించి దోపిడీ చేసిన ఇద్దరు దొంగలను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బుధవారం వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్ వివరాలను వెల్లడించారు. దోపిడీ కేసులో బోదాసు అశోక్, చెందిన బొమ్మిడి గణేష్‌లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిజామాబాద్ జిల్లా కుమ్మరపల్లి మండలం ఈనాయత్ నగర్‌కు చెందిన బడవత్ తిమ్మి అనే మహిళ జూన్ 01న వేములవాడ దైవదర్శనానికి రాత్రి సుమారు 7గంటలకు వచ్చిందని, తిప్పాపూర్ బస్టాండ్ ముందు ఆటో స్టాండ్ వద్ద ఒక వ్యక్తి నిలబడి ఆమెను బంధువులు గుడి వద్ద ఉన్నారని తనకు తెలుసునని, మిమ్మల్ని గుడి వద్దకు తీసుకు వెళ్తానని మాయ మాటలతో నమ్మించి ఆమెను తన ఆటోలో ఎక్కించుకున్నాడని తెలిపారు. వేములవాడలోని చెక్కపల్లి రోడ్డులో గల పెద్దమ్మ టెంపుల్ ప్రాంతానికి తీసుకెళ్లి అక్కడ ఎవరూ లేని సమయంలో ఆమెను కత్తితో బెదిరించి ఆమె మెడలో నుంచి బంగారు ఆభరణాలైన 3 గ్రాముల పుస్తెలు, 4 గ్రాముల చెవి కమ్మలు, 2 గ్రాముల మాటీలు, ఒక గ్యారెంటెడ్ చైన్‌ను, పరుసులో ఉన్న నగదు డబ్బులు సుమారు 3వేల ఆమె నుంచి దోపిడీ చేసుకొని పారిపోగా, ఈ నెల 3న బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, 4న సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితుడు అయిన కామారెడ్డికి చెందిన బోదాసు అశోక్ అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. దోపిడీ చేసిన బంగారు ఆభరణాలను కొన్ని తన వద్ద ఉంచుకొని మిగతావి స్నేహితుడు అయిని కరీంనగర్ కొత్తపల్లి మండలంకు చెందిన బొమ్మిడి గణేష్ వద్ద దాచి పెట్టాడని తెలుకొని వీరిద్దరిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి 3 గ్రాముల పుస్తెలు, 4 గ్రాముల చెవి కమ్మలు, 2 గ్రాముల మాటీలు, ఒక గ్యారెంటెడ్ చైన్‌ను, కత కత్తి, రెండు సెల్‌ఫోన్లు, ఆటో స్వాధీన పరుచుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. నిందితులను పట్టుకున్న ఇన్‌స్పెక్టర్ వీర ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ లత, కానిస్టేబుల్ గోపాల్, సమీయుద్దీన్‌లను ఏసీ ౖ అభినందించారు.

# అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం

## -ఎమ్మెల్యే విజయ రమణారావు -అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు -సీసీ రోడ్డు ,ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే విజ్జన్న

ఓదెల ప్రభాతవార్త:





ఓదెల మండలం, గుండ్లపల్లి గ్రామంలో బుధవారం రోజున 8 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణల కోసం స్థానిక నాయకులతో శంకుస్థాపన చేసి అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేసి నూతన ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వం 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందన్నారు గుండ్లపల్లి గ్రామంలో 25 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 15 ఇండ్లకు ముగ్గులు పోయడం జరిగింది అన్నారు. స్పెషల్ డెవలప్మెంట్ కింద 8 లక్షలతో సిసి రోడ్లకు శంకుస్థాపన చేశామని ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత15 నెలల కాలంలోనే ఈ గ్రామంలో 40 లక్షలతో సిసి రోడ్లు కు నిధులు మంజూరు చేసామని ఈ గ్రామంలో ప్రతి గల్లీకి సీసీ రోడ్డు నిర్మించడంతో పాటు డ్రైనేజీ నిర్మాణాలు కూడా చేపడుతామన్నారు. దశలవారీగా గ్రామాలను అభివృద్ధి చేస్తామని17 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులు, ఇండ్లు, అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజి పడకుండా అభివృద్ధి లక్ష ్యంగా పని చేస్తున్నామన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల కాలంలో ఇంతవరకు నిరుపేదలకు ఇల్లు ఇవ్వకుండా మోసం చేసింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుంది అన్నారు. శానకొండ గ్రామంలో పైలట్ ప్రాజెక్టు కింద 42 ఇళ్ల కు బేస్ మెట్లు కాగా వారందరికీ బేస్ మెట్టు బిల్లు లక్ష రూపాయల ఇవ్వడం జరిగిందని ఇల్లు కట్టుకున్న వారికి ప్రభుత్వం ఐదు లక్షలు ఇస్తుంది అన్నారు. నేను శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత గ్రామాల అభివృద్ధి లక్ష ్యంగా పనిచేస్తున్నాను అన్నారు. ప్రభుత్వం సన్నవడ్లకు బోనస్ ఇచ్చి రైతులను ఆదుకుంటుంది అన్నారు. గత 30 సంవత్సరాలుగా ఎన్నడు లేని విధంగా ఈ వేసంగి ఘనైనిమైన వరి పంట పండిందని రైతులకు 10 నుంచి 15 వేల రూపాయలు అదనపు లాభం వచ్చిందన్నారు. ఈ వేసవిలో సన్న ధాన్యం పండించిన రైతులకు 31కోట్లు పైన రూపాయలు ఈ నెలలోపు ప్రభుత్వం బోనస్ వేస్తుంది అన్నారు రైతులకు ప్రభుత్వం బోనస్ ఇవ్వడంతో సీడ్ కంపెనీలు కూడా రైతులకు అదనంగా వడ్లకు ధర పెంచింది అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ తిరుపతి హౌసింగ్ డిఈ మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య ,మాజీ సర్పంచ్ లు పుప్పాల శంకర్, ఆకుల మహేందర్ ,పడాల రాజు మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు పెద్దిరెడ్డి రఘుపతి రెడ్డి, కసిరెడ్డి మహేందర్ రెడ్డి,కొట్టే దేవేందర్ పుచ్చకాయల వీరారెడ్డి,రెడ్డి రజినీకాంత్, సాగర్ రెడ్డి తాళ్లపల్లి శ్రీనివాస్ కోడం శ్రీనివాస్ జాగిరి కిషోర్ యాదగిరి సమ్మయ్య, మల్లారెడ్డి గ్రామపంచాయతీ కార్యదర్శి అర్చన సంబంధిత అధికారులు మాజీ సర్పంచ్, ఎంపీటీసీ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు,లబ్ధిదారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ఢీకొనడంతో వృద్ధురాలు మృతి

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని నరసింహుని పేట గ్రామంలో బుధవారం ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో వృద్ధురాలు అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మల్యాల గ్రామానికి చెందిన మ్యాన రాజవ్వ (70) తన బంధువుల గ్రామమైన పెగడపల్లి మండలం నర్సింని పేట గ్రామానికి వచ్చి తన స్వగ్రామం మల్యాల కు తిరిగి వెళ్లడానికి నరసింహుని పేట బస్సు స్టాప్ వద్ద బస్సు కోసం ఎదురుచూస్తుండగా టీ.జి.ఎస్. ఆర్.టి.సి కి చెందిన హైరింగ్ బస్ డ్రైవర్ కనుకయ్య అజాగ్రత్తగా బస్సు నడుపుతూ మ్యాన రాజవ్వను ఢీకొట్టగా తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి కుమారుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ రవీందర్ తెలిపారు.






## లంచం డిమాండ్ చేసిన మత్తు డాక్టర్ మోహన్‌రావు సస్పెండ్

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మ్షంథని ప్రభాతవార్త:

ట్యూబోక్టమి పేషేంట్ వద్ద లంచం డబ్బులు డిమాండ్ చేసిన మత్తుమందు డాక్టర్ మోహన్ రావు ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మంథని సామాజిక ఆసుపత్రి లో మత్తు మందు ప్రత్యేక వైద్యునిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మోహన్ రావు రచ్చపల్లి గ్రామానికి చెందిన పేషంట్ కొడాలి భాగ్య నుంచి ట్యూబోక్టమి నిర్వహించేందుకు 5000 రూపాయలు లంచం డిమాండ్ చేస్తూ దొరికిపోయారని, ఆ డాక్టర్ పై పలు ఫిర్యాదులు ఇప్పటికే నమోదైన నేపథ్యంలో సదరు మత్తుమందు డాక్టర్ ను సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## గుడుంబా తయారు చేసే వ్యక్తుల బైండోవర్

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని తార్పల్లి గ్రామంలో బుధవారం పెద్దపల్లి డి పి ఈ ఓ మహిపాల్ రెడ్డి సుల్తానాబాద్ ఎక్సైజ్ సిఐ గురునాథ్ ఆదేశాల మేరకు, గుడుంబా తయారు చేసే వ్యక్తులను 15 మందిని స్థానిక తాసిల్దార్ జగదీశ్వరరావు ముందు బైండ్ ఓవర్ చేసినట్లుఎస్సైలు వెంకటేష్ కె ఎస్ ఎస్ ఎన్ ఎన్ రాజు, చిరంజీవి, వెంకటేశ్వర రావు, పావని లు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఇక నుండైనా మండల పరిదిలో ఎవరూ కూడా గుడుంబా అమ్మినా, రవాణా చేసిన తయారు చేసినా చట్టరీత్య నేరమని, ఇట్టి వారిపైన కఠిన చర్యలు ఉంటాయని, హెచ్చరించారు.మండల తహసీల్దార్ జగదీశ్వరరావు మాట్లాడుతూ బైండోవర్ అయి కూడా నిబంధనలు ఉల్లంఘిస్తే ఒక లక్ష రూపాయల జరిమానా లేదా జైలుశిక్ష ఉంటుందని హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో , డిప్యూటీ తహసీల్దార్ గర్రేపల్లి శంకర్ సిబ్బంది కొండల్ రావు, వాజీద్, రవీందర్,రమేష్, ప్రశాంత్, శ్రీలత, వెంకటేష్, సంతోష్, స్వప్న, సుమలత, ప్రీతం, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తి చెంది వ్యక్తి మృతి

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం తేలుకుంట గ్రామానికి చెందిన కోడూరి సతీష్ కుమార్ తండ్రి నారాయణ (38) మృతి చెందిన ఘటన చోటు చేసు కుంది.పోలీసుల కథనం ప్రకారం జూలపల్లి మండలం తేలుకుంట గ్రామానికి చెందిన సతీష్ కుమార్ కులం గౌడ్ అనునాతను గతంలో రియల్ ఎస్టేట్ చేసి నష్టం వచ్చినందున అనంతరం చొప్పదండిలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ టీ హోటల్ పెట్టి నష్టం వచ్చినందున ఆరు నెలల నుండి హెర్బల్ లైఫ్ న్యూట్రిషన్ శ్రీ సూర్య సాయి వెల్నెస్ సెంటర్ చొప్పదండి బ్రాంచ్లో పని చేస్తున్నాడు.రియల్ ఎస్టేట్,ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు పెట్టి నష్టపోయినందున జీవితంపై విరక్తి చెంది మంగళవారం పురుగుల మందు త్రాగాడని మృతుడి భార్య తెలుపగా మృతుడి చిన్న తమ్ముడు కోడూరి రాము తెలుపగా వెంటనే ఆటోలో తీసుకుని నగునూరు ప్రతిమ హాస్పిటల్ చేర్పించగా ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా,చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని జూలపల్లి ఎస్సై సిహెచ్. సనత్ కుమార్ తెలిపారు.

## 6న సబ్ జూనియర్ బాలుర హాకీ సెలక్షన్స్

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఈనెల 6వ తేదిన జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో సబ్ జూనియర్ బాలుర హాకీ సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు జిల్లా హాకీ అసోసియేషన్ ఇంచార్జి సెక్రెటరి మహమ్మద్ తారిక్ ఆలీ, జాయింట్ సెక్రెటరీ టి. శ్రీనివాస్ లు తెలిపారు. సెలక్షన్స్ లో పాల్గొనే క్రీడాకారులు ఆధార్ కార్డు, హాకీ ఇండియా ఐడి కార్డు జిరాక్స్ తో హాజరుకావాలని సూచించారు. సెలక్షన్ అయిన క్రీడాకారులు ఈనెల 9 నుండి 11 వరకు అదిలాబాద్ జిల్లాలో జరిగే స్టేట్ లెవెల్ టోర్నమెంట్ లో పాల్గొంటారని వారు తెలిపారు.

# పేదవారి ఆత్మగౌరవనికి ప్రతీక ఇందిరమ్మ ఇల్లు

**శరవేగంగా కలికొట సూరమ్మ రిజర్వాయర్ పనులు**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



కథలాపూర్ ప్రభాతవార్త

కథలపూర్ మండల పరిధి లో బుధవారం 306 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు,56 మంది లబ్ధిదారులకు 21 లక్షల 21 వేల విలువగల ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులు పంపిణీ చేసిన విప్‌పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. బుధవారం కథలపూర్ మండల కేంద్రంలో ఎస్ ఆర్ ఆర్ గార్డెన్స్ లో రెండో విడత క్రింద 306 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులను, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. తాము ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశామని తెలిపారు. నియోజకవర్గం లో మొత్తం 3500 ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నా మని వెల్లడించారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇల్లు నిర్మించుకొని సహాయం పొందాలని పిలుపునిచ్చారు.ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసే సమయంలో ఏదో ఒక సారి మీ ఇంటికి వస్తానని ,వచ్చి మీ తోబుట్టు వలె మీకు చీర సారే పెడతానని ఒక తోబుట్టు వలె అండగా ఉంటానని పేర్కొన్నారు..గత పది సంవత్స రాలుగా పేద ప్రజలకు ఎంతో ఎదురు చూసినా స్వంత ఇంటి కల నేడూ నెరవేరబోతుదన్నారు. అనాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం మీకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మొదటి విడతలో పోసానిపేట గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి 117 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందనీ వాటి నిర్మాణం శరవేగంగా అవుతున్నాయని తెలిపారు.గతంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కథలపూర్ మండల కేంద్రంలో దుబుల్ బెడ్ రూమ్ లు ఇస్తామని హామీ ఇచ్చి ఎన్నికల్లో నన్ను ఒడగొట్టి ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఇవ్వకుండా ప్రజలను మోసం చేశారనీ కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు..ఇప్పుడు ఇల్లు రాని వారు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దు మరో విడుతలలో తప్పకుండా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని తెలిపారు...4 దశల్లో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని, 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగు!!ల లోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని విప్ తెలిపారు. రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధిలో తీసుకెళ్తున్నారు.గత ప్రభుత్వం పెట్టిన ఒక్క పథకాన్ని కూడా రద్దు చేయకుండా వాటిని కొనసాగిస్తూ నూతన పథకాలను అమలు చేస్తున్నామన్నారు..రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు మహిళ తల్లులకు ఉచిత బస్సు ప్రయాణం,500 కు సిలిండర్,10 లక్షల అరోగ్య శ్రీ,నూతన రేషన్ కార్డులు, సన్నం బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.. రైతలకు ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. దేశంలోని అసమానతలు తొలగించి కుల మత భేదం లేకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం దేశానికి ఒక రోల్ మోడల్ గా కుల గణన చేసి నిలిచిందన్నారు.. కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం జరుగుతుందన్నారు.. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణ చేయడం జరుగుతుందన్నారు..కవిత మై డియర్ డాడీ అని కేసీఆర్ కు కొన్ని ప్రశ్నలు సందిస్తూ లేక రాయడంతో బీజేపీ,బిఆర్ఎస్ మధ్య ఉన్న అనైతిక సంబంధం బయట పడిందన్నారు..దేశంలో తెలంగాణ రాష్ట్రంలో తప్ప ఎక్కడ కూడా ఇంటి నిర్మాణం కోసం 5 లక్షలు నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు..గత ప్రభుత్వ హయాంలో పడవు పడ్డా కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్ ను మీ బిడ్డగా అనాడు అనేక ఆందోళనలు చేసిన వాడిగా నేడు సూరమ్మ చెరువు రిజర్వాయర్ పనులు శరవేగంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు..వానాకాలం నాటికి కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్ లో నీటిని నిలుపుకోవడం జరుగుతుందన్నారు.. రాళ్ళ వాగు ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.. బొమ్మేనా చేరవు కాలువలో క్రాస్ రెగ్యులేటర్ ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందన్నారు. కథలపూర్ మండలాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు..నిర్మాణాలకు ఇసుక ఉచితం ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని,నిర్మాణానికి అవసరమైన ఇసుక రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హయత్ నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎండి అజీమ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పూండ్ర నారాయణరెడ్డి, పిసిసి సభ్యులు తొట్ల అంజయ్య , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్, జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లానాయకులు, చెదలు సత్యనారాయణ వెలిచాల సత్యనారాయణ, కట్ట శంకర్, ధనుంజయ్, ఆఫీస్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ

**ప్రజాభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం**

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

**కోరుట్ల, ప్రభాతవార్త :** ప్రజాభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. కోరుట్ల పట్టణ జిఎస్ గార్డెన్లో పట్టణానికి చెందిన 33 వార్డుల ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ తో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి పట్టణానికి చెందిన 33 వార్డుల్లో అర్హులైన 502 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని ప్రజా అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజల సొంతింటి కల సహకారం చేయడం కోసం ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులకు అందించామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి కనీసం అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు పంపిణీ చేయకుండా కేవలం తమ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మాత్రమే పంపిణీ చేసిందన్నారు. కోరుట్ల పట్టణంలో కేవలం 80 ఇల్లు మాత్రమే మంజూరు చేయగా అది కూడా తమ నాయకులకు కార్యకర్తలకు కట్టబెట్టారని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18 నెలల వ్యవధిలోనే జనాభా ప్రాతిపదికన అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు. పేదవారు కూడా సన్న బియ్యంతో కడుపునిండా తినాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ కార్డుదారులందరికీ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తుందన్నారు కొండ్రికర్ల బ్రిడ్జి నిర్మాణం కేవలం ఎన్నికల్లో ఓట్లు దండు పోవడం కోసం తమ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే బ్రిడ్జి నిర్మాణం చేపడతామని బాండ్ పేపర్ రాసి ఇచ్చింది కానీ గెలిచిన తర్వాత బ్రిడ్జి నిర్మాణం ఊసే లేకుండా పోయిందన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 18 నెలల వ్యవధిలోనే 6 కోట్ల 80 లక్షల రూపాయల మంజూరు చేయించి బ్రిడ్జి నిర్మాణ పనులకు పునాది వేసిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో వార్డు ఆఫీసర్ల కృషి అభినందనీయమని, ఇందిరమ్మ ఇంటికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాజీ మంత్రివర్యులు స్వర్గీయ రత్నాకర్ రావు హయాంలో కోరుట్ల పట్టణంలో సుమారు 5000 ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. కోరుట్ల నియోజకవర్గం లో ఇప్పటివరకు సుమారు మూడు కోట్ల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎవరికి ఏ సమస్య ఉన్న నేరుగా తన వద్దకు వస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క నూతన రేషన్ కార్డును కూడా పంపిణీ చేయలేదని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యవధిలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు వార్డు ఆఫీసర్లు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కోరుట్ల వార్త

# తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



వయోవృద్ధులైన కన్న తల్లి,దండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదే నని విస్మరిస్తే శిక్షార్హులేనని ,జైలు శిక్ష , జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ హెచ్చరించారు. బుధవారం కోరుట్ల డివిజన్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వయోవృద్ధుల పోషణ,సంరక్షణ చట్టం పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధు సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తు వేధింపులకు గురిచేస్తున్న వారికి, నోటీసులు ఇచ్చినా హాజరు కాని వారికి , తీర్పులు పాటించని వారికి 6 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమాన విధించే వీలు చట్టంలో ఉందన్నారు. చట్టం లోని ముఖ్య అంశాలను వాల్ పోస్టర్లు, కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తున్న కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం కార్యవర్గాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, కోశాధికారి ఎన్ లక్ష్మీ ్మ నారాయణ, అసోసి యేట్ అధ్యక్షుడు రాజేశ్వర్, గౌరవ సలహాదారు గుంటుక సాంబమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం, ఉపాధ్యక్షుడు ఎం.డి.సైఫోద్దీన్, సంయుక్త కార్యదర్శి టి.రాజయ్య, జిల్లా సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నెరెళ్ళ వారి 72వ పెళ్ళి కానుక అందచేత

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఇబ్రహింపట్నం మండలం లోని తిమ్మపుర్ గ్రామంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ నెరెళ్ళ హేమలత దేవేంధర్ లు అందచేస్తున్న తమ ఉరి అడ్డబిడ్డ నెరెళ్ళ వారి కళ్యాణ కానుక ను బుధవారం బోడ రాజయ్య సునీత దంపతుల కుమార్తె ప్రియ రాజేష్ ల వివాహానికీ రుపాయలు 5016/ చెక్కును మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు చేతులమీదుగా నవ దంపతులకు అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ నెరెళ్ళ దేవేంధర్, బోడ రమేష్, బాస మురళి సల్ల గంగనర్సయ్య రాజేషుని కిషన్, టేకులపల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :** కోరుట్ల మండలంలోని మోహన్ రావుపెట్ గ్రామ బీజేపీ బూత్ అధ్యక్షులు ధ్యావనపెల్లి రాము తల్లి గత కొద్ది రోజుల క్రితం మరణించింది. కోరుట్ల పట్టణ బీజేపీ సీనియర్ నాయకులు పాతర్ల నర్సయ్య సతీమణి విజయ కొద్ది రోజుల క్రితం మరణించింది. కాగా వారి కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, అభిమానులున్నారు

# ఆధ్యాత్మికతతోనే మనశ్శాంతి ఐకమత్యంగా ధ్యాన మందిరం కొనసాగించాలి

**ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**
**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



ఆధ్యాత్మికతతోనే మనశ్శాంతి ఉంటుందని, ఐకమత్యంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ధ్యాన మందిరం కొనసాగించాలని ఎమ్మెల్యే దా సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల బ్రాహ్మణ వీధిలో నిర్మించిన ఆధ్యాత్మిక ధ్యాన మందిరంలో ధార్మిక కార్యక్రమాలను ఐకమత్యంగా అందరి సహకారంతో కార్యక్రమాలు కొనసాగించాలని ఎమ్మెల్యే దా సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం ధ్యాన మందిరం నిర్మాణం చివరి దశకు చేరుకున్న సందర్భంగా కొద్ది రోజుల్లో పూర్తి కానున్న నేపథ్యంలో మంచి రోజును పురస్కరించుకొని పుణ్యావాచన కార్యక్రమం



ఏర్పాటు చేయడం జరిగిందని తాను ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఈ వీధి కుటుంబ సభ్యునిగా తనకెంతో ఆనందంగా ఉందని బ్రాహ్మణులలో చాలామంది నిరుపేదలు ఉన్నారని వారు కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి విద్యా మందిరం ఉపయుక్తంగా ఉంటుందని నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపినారు. అంతేకాకుండా ధ్యాన మందిరము ఈశాన్య భాగంలో ప్రాచీనమైన ఇంటి నిర్మాణం శిథిలావస్థకు చేరుకుందని వెంటనే దాన్ని తొలగించడానికి సంబంధిత అధికారులకు తెలియజేసి శిథిలావస్థ నిర్మాణాన్ని తొలగించాలని రాబోయే వర్షాకాలం సమీపిస్తున్న సందర్భంగా ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందస్తుగా నిర్మాణ తొలగింపుకై . కలెక్టర్కు సమాచారం అందించి మున్సిపల్ సిబ్బందితో ఈవో సురేందర్ ఎండోమెంట్ పై అధికారులకు తెలియజేసి శిథిలావస్థ శిథిలాలను తొలగించాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వైదిక క్రతువులో పాల్గొని బ్రాహ్మణ ఆశీర్వాదాన్ని పొందారు. మునుముందు ధ్యాన మందిరం కు కావలసిన అవస్థాపన సౌకర్యాల కోసం తన వంతు కృషి చేయగలనని, బ్రాహ్మణ బంధువులు అందరూ కూడా దాతల సహకారం పొంది ధ్యాన మందిరం అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల శ్రీనివాస్ మోతే ఉమాకాంత్ శర్మ , మందిరం భారవి శర్మ ,మేడిపల్లి శ్రీనివాస్ శర్మ, చంద్రశేఖర్, శ్రీధర గణపతి , పార్థసారథి శర్మ ,వేణుగోపాల్ ,శ్రీనివాస్, కార్తీక్, కిరణ్, ఈవో సురేందర్ వార్డు నాయకులు అను మల్ల రఘు, భాస్కర్ శర్మ రాజేందర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్**
**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారుజగిత్యాల పట్టణ 4 వార్డు సంబంధించి టి యు ఎఫ్ ఐ డి సి ఫేస్ 1 లో భాగంగా 30 లక్షల నిధులతో సీసీ డ్రైనేజ్ అభివృద్ధి పనులకు బుధవారం భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన ,మాజీ కౌన్సిలర్ లు క్యా దాసు నవీన్, ఈఇ అనిల్ ,మాజీ చైర్మన్గిరి నాగభూషణం, పురుషోత్తం రావు,బాలే శంకర్ ,క్యాదసు నాగయ్యా,శరత్ రావు,నారాయణరెడ్డి,ముస్కుఎల్లారెడ్డి,రమేష్,సత్యనారాణరెడ్డి, చంద్రయ్య, ఏఓశ్రీనివాస్,టీఎంసీరజిత,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు,నాయకులు,వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నివారణ పై అవగాహన కళాజాత

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ గొల్లపల్లి గ్రామం లో బుధవారం రోజున సాంస్కృతిక సారథి కళాకారుల బృందం పరశురామ్ మహిపాల్ మల్లిక్ తేజ రాజేందర్ ప్రవీణ్ పోచయ్య ప్రకాష్ రమేష్ రాజ్ కుమార్ సురేష్ రమ్య రాజేశ్వరి కళాకారులు పరిసరాలు పరిశుభ్రత మాదకద్రవ్యాల నివారణకు ఆరు గ్యారంటీలు పైన అవగాహన కల్పిస్తూ ఆటపాటలతో గ్రామస్తులను అలరించారు ఈ సందర్భంగా ప్రజా పాలనలో భూభారతి రైతన్నకు చుట్టమై వచ్చెను అనే పాటకు చిందేసిన గ్రామానికి చెందిన కుడుకల గంగారం అనే రైతు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం గంగాపూర్ గ్రామం గుట్రాజు పల్లి ప్రభుత్వ పాఠశాలలో 2004 2005 వ సంవత్సరం ఎస్ఎస్సి పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం జరుపుకున్నారు చదువు చెప్పిన గురువులకు పాదాభివందనం చేసి పూలమాలవేసి షాలువ తో సన్మానం చేశారు.

## పూర్వ విద్యార్థుల సంఘం సమావేశం

**జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల డిగ్రీ కళాశాలలో 1966 నుండి 1972 వరకు విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థుల బృందం, కళాశాల ప్రారంభ సమయంలో ప్రిన్సిపల్గా సేవలందించిన ప్రముఖ విద్యావేత్త శ్రీ వెలిశాల కొండలరావు కి సన్మాన సభ నిర్వహించేందుకు సన్నాహక సమావేశం నిర్వహించారు. 94 సంవత్సరాల వయసులోనూ ఎంతో ఉత్సాహంగా ఉన్న కొండలరావు గారి సేవలను గుర్తిస్తూ ఈ కార్యక్రమానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సన్నాహక సమావేశానికి పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్షులు శ్రీ వై. వెంకటేశ్వర రావు అధ్యక్షత వహించారు.

## ఎటిసి అడ్వాన్సడ్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల కరీంనగర్ రహదారికి సుమారు 800 మీటర్ల దూరంలో నిర్మిస్తున్న ఐటీఐ ఎటీసీ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అవసరమైన రహదారి సౌకర్యాలు కల్పించడానికిగాను జగిత్యాల రెవిన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ తహసీల్దార్ శ్రీనివాస్ డివిజన్ సర్వేయర్ విట్టల్ తో కలిసి పరిశీలించి తాగు సూచనలు చేశారు తెలంగాణ రైసింగ్ వన్ నినాదంతో ముందుకు సాగుతూ శాంకేతిక రంగంలో రాష్ట్రాన్ని నెంబర్ వన్ గా తీర్చి దిద్దాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ల సహకారం సంకల్పం మేరకు జగిత్యాల నియోజకవర్గం వర్గంను సాంకేతిక రంగంలో యువతను తీర్చిదిద్దాల్లన్న లక్ష్యంతో కృషి చేస్తున్నానన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మాజీ మున్సిపల్ చైర్మెన్లు ఆడువాల జ్యోతి లక్ష్మణ్ గిరి నాగభూషణంతో పాటు పలువరు నాయకులు పాల్గొన్నారు.

## సామాన్యుడిలా ఆటోలో ప్రయాణించిన ఎమ్మెల్యే

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ గ్రామం కండ్లపల్లి చెరువు వద్ద బుధవారం రోజున జరిగిన గంగమ్మ జాతర సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సామాన్యుడి లాగా అందరితో కలిసి ఆటోలో ప్రయాణించి తన సింప్లిసిటీ చాటుకున్నారు. ఎమ్మెల్యే ఆటోలో రావడంతో స్థానికులు ఆశ్చ ర్యానికి గురయ్యారు.

## రైతులకు విత్తనాల పంపిణీ

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త.**

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని షేకల్ల గ్రామంలోనీ రైతు వేదికలో రైతులకు మంగళవారం వరి మినీ విత్తనల,10 పెసర మినీ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధర్మపురి వ్యవసాయ సహాయ సంచాలకులు, చిలుమల రామచందర్ మాట్లాడుతూ పంట సాగులో నాణ్యమైన విత్తనాల పాత్రను గుర్తించి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయం విశ్వవిద్యాలయం ఈ సంవత్సరం నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తమా అనే కార్యక్రమాన్ని రూపొందించాలని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో ప్రతి రెవెన్యూ గ్రామంలో ఎంపికైన ముగ్గురు అభ్యుదయ రైతులకు వ్యవసాయ పరిశోధన స్థానాల ద్వారా ఉత్పత్తి చేసిన న్యాయమైన విత్తనం అందించబడుతుందని అన్నారు. రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సాగు సూచనలు కూడా వివరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అక్షిత, ఏఈఓ నవీద్, శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గుట్టు చప్పుడు కాకుండా గుడుంబా తయారీ జోరుగా అమ్మకాలు

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ వడ్డెర కాలనీ అంబేరిపేట హస్నాబాద్ గుల్లపేట్ గుట్రాజ్ పల్లె గ్రామాలలో విచ్చలవిడిగా గుడుంబా తయారీ అమ్మకాలు జోరందుకున్నాయి గుడుంబా తయారీ దారులు గుట్టుచప్పుడు కాకుండా తయారు చేసి రహస్యంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తూ దందా సాగిస్తున్నారు మద్యం ధరలు విపరీతంగా పెరగడంతో పేద మధ్య తరగతి ప్రజలు మత్తు కోసం గుడుంబాకు అలవాటు పడుతున్నట్టు తెలుస్తోంది గుడుంబాను నిరోధించాల్సిన సంబంధిత ఎక్సైజ్ అధికారులు మూలాలపై దృష్టిపెట్టకుండా అడపాదడపా దాడులు చేస్తూ అమ్మకందారులకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారనే విమర్శలు వస్తున్నాయి గుడుంబా కేవలం గ్రామాలకే పరిమితం కాకుండా పట్టణాలకు సైతం పాకింది గుడుంబా కు బానిసై ఒళ్ళు గుళ్ళు చేసుకోవడమే కాకుండా కుటుంబాల సైతం రోడ్డున పడుతున్నాయి ఇప్పటికైనా అమ్మకాలపై కాకుండా గుడుంబా ఎక్కడ తయారు చేస్తున్నారో గుర్తించి వ్యూహంతో దాడులు చేస్తే అసలు గుడుంబా తయారిదారులు దొరికే అవకాశం ఉందని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుడుంబా తయారీ నిరోధించాలని పలు గుడుంబా బాధిత కుటుంబాలు ప్రజలు కోరుతున్నారు.

# గోవుల అక్రమ రవాణా, గోవధ చట్టరీత్యా నేరం

## -పశుసంవర్ధక శాఖ ఏ డి బక్కయ్య

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

గోవులను అక్రమ రవాణా,గోవధ చేసినా చట్టరీత్యా నేరమని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బక్కయ్య అన్నారు.బక్రీద్ పండుగ నేపథ్యంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ జి. బక్కయ్య అధ్యక్షతన పట్టణంలోని ఏరియా పశు వైద్యశాలలో ముస్లిం మత పెద్దలతో బుధవారం ముందస్తుగా సమావేశమై పశువధ గురించి,వాటికీ సంబం ధించిన నియ మాల గూర్చి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ బక్కయ్య మాట్లాడుతూ.. గోవధ అనేది చట్ట రీత్యా నేరమని, అక్రమంగా గోవులను రవాణా చేసిన,వధించిన చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు.అలాగే ఆంధ్రప్రదేశ్,తెలంగాణ గోవధ నిషేధ,పశు సంరక్షణ చట్టం 1977 ప్రకారం గోవులను, దూడలను (మగవి,ఆడవి)ఎట్టి పరిస్థితులలో ఉద్దేశ్యపూర్వకంగా చంపకూడదని, ఎద్దు,దున్న,గేదె మొదలైన వాటిని చంపాలంటే వాటి వయస్సు ఖచ్చితంగా 14 సంవత్సరాలు దాటి ఉండాలన్నారు.వ్యవసాయానికి, బ్రీడ్ డెవలప్మెంట్ కి పూర్తి నిరుపయోగంగా వున్నాయని ప్రభుత్వము నియమించిన పశువైద్యాధికారి ధ్రువీకరించిన సర్టిఫికెట్ ఇవ్వాలని,ప్రభుత్వ పశువైద్యాధికారి సర్టిఫికేట్ ఉన్నప్పటికీ వాటిని ప్రభుత్వ అనుమతి వున్న కబేళా (పశువధశాల)లలో మాత్రమే



వధించాలన్నారు.అక్రమ గోవుల రవాణ వాహనాలు మనకు కనబడగానే వాటిని ఆపి 100కి కాల్ చేసి,పోలీస్ వారికి తప్పనిసరిగా సమాచారాన్ని ఇవ్వాలని,పట్టుకున్న గోవులను పోలీసులు సురక్షి తంగా రిజిస్టర్ అయిన గోశాలకు తరలించాలని, అలాగే అక్రమ రవాణ చేస్తున్న వారిమీద, అమ్మినవారు, కొన్నవారి మీద శిక్ష పడేలా కేసు నమోదు చేయాలని తెలిపారు.తదనంతరం స్థానికంగా ఉన్న పశువధశాలను తనిఖీ చేయడం జరిగింది. పశువుల విక్రయదారులు, వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలను తప్పకుండా పాటించాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ గంగప్రసాద్,డాక్టర్ నరేష్ రెడ్డి,డాక్టర్ అశోక్, డాక్టర్ మనీషా పటేల్,పశువైద్య సహాయక సిబ్బంది మురళి,రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

# పథకాల అమలులో మాట తప్పని కాంగ్రేస్ ప్రభుత్వం

- ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ.
- కాంగ్రేస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నర్సింగరావు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను మాట తప్పకుండా అమలు చేస్తుందని కాంగ్రేస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు.పట్టణంలోని పలు వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను బుధవారం కాంగ్రేస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజలకు లబ్ధి చేకూర్చే పథకాలు చేపట్టిందని,అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు,ఐదు లక్షల ఇందిరమ్మ ఇండ్లు,అలాగే నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాస్ సబ్సిడీ రుణాలు,ఉచిత కరెంటు 200 యూనిట్ల వరకు బిల్లు మాఫీ, పేదలకు రేషన్ సన్న బియ్యం వంటి కార్యక్రమాలు ఏ రాష్ట్రంలో లేవని పేర్కొన్నారు.ప్రజలకు లబ్ధి చేకూర్చే అభివృద్ధి పనులని ప్రజలు ఆలోచించాలని,వచ్చే గ్రామ పంచాయతీ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాయంలో రాష్ట్రంలో మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్,కాంగ్రేస్ పార్టీ పట్టణ,మండల అధ్యక్షులు జెట్టి లింగం,తిపిరెడ్డి అంజిరెడ్డి,నాయకులు ఎర్రోళ్ల హన్మాండ్లు,యామ రాజయ్య, పూదరి నర్సాగౌడ్,యూత్ కాంగ్రేస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, పర్రె శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఇంటర్మీడియట్ పాఠ్యపుస్తకాల పంపిణీ

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త :



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మెట్ పల్లి లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ చిలకమరి శ్రీనివాస్ పాఠ్యపుస్తకాలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వము అందిస్తున్న విలువైన పాఠ్యపుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి మార్కులు సాధించాలని అదేవిదంగా తల్లిదండ్రులకు చేయూత ఇవ్వాలని అన్నారు. గత మార్చిలో నిర్వహించిన వార్షిక పరీక్షలో ప్రైవేటు కళాశాలకు దీటుగా ఉత్తమమైన ఫలితాలు సాధించారని, పోటీ పరీక్షల్లో సైతం మంచిర్యాంకులు సాధించారని తెలియజేశారు. ఈ వార్షిక సంవత్సరంలో ప్రథమ సంవత్సరంలో వివిధ గ్రామాల నుండి విద్యార్థులు అధిక శాతం అడ్మిషన్లు పొందుతున్నారని, ఇప్పటికి జిల్లాలోనే అడ్మిషన్ల అగ్రస్థానంలో ఉన్న కళాశాలగా ఉన్నందులకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపన్యాసకులు, నరసయ్య, మహేష్ కుమార్, మహేశ్వరి, జమున, మంజుల, స్వర్ణలత, సుదర్శన్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మచ్చుపేటలో ప్రకృతి సేద్యంపై అవగాహన

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలో ప్రకృతి సేద్యంపై ఆసక్తి గల రైతులకు బుధవారం అవగాహన కల్పించారు. జాతీయ సహజ వ్యవసాయం మిషన్ (ఎన్ఎఫ్ఎన్ఎం)లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులు తమ పేర్లను నమోదు చేసుకొని తమ భూమి నుంచి నుంచి మట్టి నమూనాలను తీసుకు రావాలని సూచించారు. ఈ సందర్భంగా మట్టి నమూనాలను సేకరించి విధానాన్ని కూడా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అనూష, వ్యవసాయ విస్తరణ అధికారి హారిక, రైతులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ జీవితం పై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్న ఘటన గొల్లపల్లి మండలం లోని దమ్మనపెట లో బుదవారం రాత్రి చోటు చేసుకుంది.స్థానికులు ,ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం రామడుగు మండలానికి చెందిన బాసరవేణి రాజు (40) ఉపాధి నిమిత్తం దమ్మన్నపేట లో ఉంటు కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు ఈ మధ్య పని లేక పోవటం ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ కావటంతో బుదవారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయం లో దూలానికి ఊరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు మృతుడి భార్య రజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చిర్ర సతీష్ తెలిపారు.

# మెట్‌పల్లి వార్త

## త్రాగునీటి శుభ్రతకు చర్యలు

### -కమిషనర్ మోహన్

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త:



పట్టణంలో మున్సిపల్ ద్వారా సరఫరా చేసే త్రాగు నీటి శుభ్రతకు చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు.100 ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ మోహన్ పట్టణంలోని త్రాగునీటి ఫిల్టర్ బెడ్ వద్ద త్రాగునీరు క్లోరినేషన్ శాతాన్ని బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. పట్టణంలోని తాగునీటి ఫిల్టర్ బెడ్ వద్ద తాగునీటి క్లోరినేషన్ శాతాన్ని పరిశీలించడం జరిగిందని,ప్రతి వార్డులో త్రాగునీటి క్లోరినేషన్ శాతాన్ని పరిశీలించడం జరుగుతుందని తెలిపిపారు.ప్రతి 15 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకులను శుభ్రం చేసి బ్లీచింగ్ వేయాలని సిబ్బందికి ఆదేశించడం జరిగిందని,ఫిల్టర్ బెడ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి ఆదేశించారు.పట్టణంలో వాటర్ లీకేజీలు ఎక్కడైనా ఉంటే వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని,వాటర్ ట్యాప్ కనెక్షన్ ఆన్లైన్ కానటువంటివి ప్రతిరోజు ఆన్లైన్ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏఈ దీపక్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్,ఇంచార్జ్ పిట్టర్ ఆకుల నరసయ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణ ఎన్నికై ఏడాది పూర్తయిన సందర్భంగా గోదావరిఖనిలో కాంగ్రెస్ నాయకులు కామ విజయ్ ఆధ్వర్యంలో బుధవారం సంబరాలు జరుపుకున్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బాణాసంచా కాల్చి, అనంతరం పేదలకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ లీడర్ పి.మల్లికార్జున్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గ అభివృద్ధికి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. ఎంపీ వంశీకృష్ణ పార్లమెంట్ పరిధిలోని అనేక ప్రజా సమస్యలపై పోరాడుతూ వారి సంక్షేమం కోసం పనిచేస్తున్నారని తెలిపారు. సింగరేణి రిటైర్డ్ కార్మికులకు పెన్షన్ పెరుగుదల కోసం సీఎంపీఎఫ్ ట్రస్ట్ బోర్డుకు ప్రతి టన్ను బొగ్గుపై అదనంగా రూ.10 జమా చేసేలా చొరవ తీసుకున్నారని చెప్పారు. కార్మికులకు ఆదాయపు పన్ను మినహాయింపు చేయాలని పార్లమెంట్లో గళమెత్తిన యువ నాయకుడని కొనియాడారు. పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల, ఓదెల తదితర రైల్వే స్టేషన్లలో పలు రైళ్ళ నిలుపుదలకు ఎంపీ కృషి చేశారని పేర్కొన్నారు. గతంలో కన్నా మరింత ఎక్కువగా అభివృద్ధి కార్యక్రమాలకు యువ ఎంపీ వంశీకృష్ణ శ్రీకారం చుడుతున్నారని, పార్లమెంట్ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నట్టు మల్లికార్జున్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాచకొండ కోటేశ్వర్లు, మల్లేష్ యాదవ్, హకీం, కోరం నరేందర్ రెడ్డి, రౌతు శ్రీకాంత్, కుమార్, నగేష్, రాజు, చారి, ముచ్చకుర్తి మహేష్, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

గంభీరావుపేట,(ప్రభాతవార్త):

ఎన్నికలముందు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ మండల బిజెపి నాయకులు బుధవారము గంభీరావుపేట రెవెన్యూ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. మండల బిజెపి అధ్యక్షుడు కోడే రమేష్ అధ్యక్షతన కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్, గత రబీ, ప్రస్తుత ఖరీఫ్ పంటలకు రైతు భరోసా (రైతుబంధు) ఎకరాకు 6000 చొప్పున రైతులకు బాకీ పడ్డ రూ. 18 వేలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతు కూలీలకు రూ. 12 వేలు చెల్లించాలని కోరారు. ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతకాకపోతే ప్రభుత్వం ప్రజలకు క్షమాపణ లు చెప్పి ప్రభుత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరము కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలతో కూడిన వినతిపత్రాన్ని రెవెన్యూ కార్యాలయ సిబ్బందికి అందజేశారు.



కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు గంట అశోక్, నాగరాజు గౌడ్, డాక్టర్ సత్యనారాయణ, నాయకులు విగ్నేష్ గౌడ్, మల్లేష్ యాదవ్, ఎల్లె దేవేందర్ యాదవ్, ప్రశాంత్ రావు, నరేష్, స్వామి, దేవరాజు, మోహన్, నర్సింలు, రాజు, రామచంద్రం, ప్రభాకర్, నవీన్, అంజన్ రావు, సంతోష్, శ్రీనివాస్, ఎల్లం, రాజిరెడ్డి లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## అధికారిక కార్యక్రమమా కాంగ్రెస్ పార్టీ సమావేశమా

ఇల్లంతకుంట,(ప్రభాతవార్త



మండలములో మంగళవారం జరిగిన సమావేశం అధికారిక కార్యక్రమమా కాంగ్రెస్ పార్టీ సమావేశమా అని పలువురు అనుమానం వ్యక్తం చేశారు. అర్హులైన వారికి ఇండ్ల మంజూరి ఉత్తర్వుల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. నిర్వాహకులు ఏర్పాటు చేసిన స్టేజి పై అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆసీనులు కావడం వెనుక అసలు విషయం ఏమిటని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నెరం నర్సయ్య, బిజెపి మాజీ మండల అధ్యక్షుడు దేశెట్టి శ్రీనివాస్ అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతే కాకుండా గతములో జరిగిన అధికారిక కార్య క్రమాల్లో పదవిలో ఉన్న సతులకు బదులు పతులు పాల్గొనడం ఏమిటని ప్రశ్నించారు. సమావేశం నిర్వహించిన శాఖా అధికారులు అనుమానాన్ని నివృత్తి చేయాలని డిమాండ్ చేశారు.

## పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

గంభీరావుపేట, (ప్రభాతవార్త):

ఎదలకు అండగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తున్నట్లు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎండి హమీద్ అన్నారు. బుధవారము గంభీరావుపేట మండల కేంద్రంలోని షాది ఖానా లో సిఎంఆర్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యాప్తంగా 40 మంది లబ్దిదారులకు రూ. 11 లక్షల 65 వేల చెక్కులను పలువురికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వము అప్పుల ఊబిలోకి తీసుకెళ్లినప్పటికీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని పేద ప్రజలకు అండగా నేనున్నానంటూ ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కుమారి శెట్టి తిరుపతి,



రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్వ హనుమాన్లు, నాయకులు గంగి స్వామి, మల్యాల రాజ్వీర్, కూడెల్లి ప్రవీణ్ కుమార్, అక్కపల్లి బాలయ్య, ఎడబోయిన ప్రభాకర్, బంగ్లా రాజు గౌడ్, గోపగారి లక్ష్మీ నారాయణ, అజ్మీర భాస్కర్, దేశెట్టి రాజశేఖర్, లక్కం నాంపల్లి, జంగం రాజు, నుస్రతుల్లా లతోపాటు వివిధ గ్రామాల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులకు డప్పుల పంపిణి

ఇల్లంతకుంట,(ప్రభాతవార్త



ఆనందరావు ఫౌండేషన్ మరియు రాఘవేంద్ర హాస్పిటల్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో కళాకారులకు డప్పులు అందించారు. మండలంలోని కంది కట్కూర్ గ్రామంలో ఎల్లమ్మ తల్లి జాతర సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని రెండు రోజులు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ శరత్ కుమార్ తెలిపారు. అదే విధంగా గ్రామానికి చెందిన కళాకారులకు డప్పులు అందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు తుమ్మనపల్లి వెంకటేశ్వర్ రావు ఎల్లమ్మ తల్లి ఆలయ అధ్యక్షులు కంది రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ తిరుపతి, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బిగుల్ల విజయ్, దొమ్మాటి సంతోష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇండ్ల నిర్మాణం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

వీర్నపల్లి (ప్రభాత వార్త):

మండలంలోని శాంతినగర్ గ్రామంలో రాష్ట్రంలో ఉండడానికి ఇండ్లు లేని పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కొరకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేయడం జరిగింది ఇట్టి ఇందిరమ్మ ఇళ్లకు గాను సహకరించినటువంటి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జి కే కే మహేందర్ రెడ్డి కి గ్రామ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్, ఏ ఎం సి చైర్మన్ లకావత్ రాములు నాయక్, ఎమ్మార్వో ముక్తార్. పాషా, ఎంపీడీఓ వాజిద్,



స్పెషల్ ఆఫీసర్ రామదాసు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్య సంతోష్ నాయక్, ఏఎంసి డైరెక్టర్ భానోత్ కల్పనా నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోతు రాజు నాయక్, రాకేష్ గౌడ్, లక్కాకుల తిరుపతి, లక్కాకుల మల్లేశం, బానోతు రాజేందర్ నాయక్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షుని ఘనంగా సత్కరించిన ఫ్యాక్స్ డైరెక్టర్ దేవేందర్

..తంగళ్ళపల్లి,(ప్రభాతవార్త..తంగళ్ళపల్లి మండలం గండి లచ్చపేట గ్రామ



ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన దేవుని నరసయ్యను ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్ శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం ఐక్యతకు, బలోపేతానికి కృషి చేసి, సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని బండి దేవేందర్ యాదవ్ పేర్కొన్నారు. అనంతరం శాలువాతో సత్కారం చేసిన బండి దేవేందర్ యాదవ్ కు ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దేవుని నరసయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నీరటి బాబు, మాజీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బల్లెపు దేవయ్య, దేవుని రమేష్, బల్లెపు ప్రశాంత్, పొన్నం శంకర్, శ్రీశైలం, శ్రీనివాస్, అన్ని కుల సంఘాల పెద్ద మనుషులు తదితరులు పాల్గొన్నారు

## ఎల్లమ్మ జాతరలో ఎమ్మెల్యే కవ్వంపెల్లి

ఇల్లంతకుంట,(ప్రభాతవార్త



మండలంలోని కందికట్కూర్ గ్రామంలో బుధవారం జరిగిన ఎల్లమ్మ తల్లి బోనాల జాతర కు స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్లమ్మతల్లి ఆలయాన్ని దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు, దేవస్థానం కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మ వారిని వేడుకున్నానని తెలిపారు. అనంతరం తాళ్లపెల్లి లావణ్య శ్రీధర్ లబ్దిదారుల ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెలిచాల జ్యోతి, పార్టీ నాయకులు గుడిసె అయిలయ్య యాదవ్, ఆకుల సత్యం, అమర్ గౌడ్, యాస తిరుపతి, విజయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ

గంభీరావుపేట, (ప్రభాతవార్త):



జిల్లా న్యాక్ సంస్థ ద్వారా గంభీరావుపేట మండల కేంద్రంలో శిక్షణ పొందిన పలువురు మహిళలకు బుధవారము ఉచిత మిషన్లు పంపిణీ చేశారు. న్యాక్ శిక్షకులు అంగూరి సంతోషి, మాజీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య సమన్వయంతో 90 మంది మహిళలకు శిక్షణ ఇవ్వగా, వారికి ఉచిత కుట్టుమిషన్లు, సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి హమీద్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్వ హనుమాన్లు, చందు గౌడ్, దేశెట్టి రాజశేఖర్ లతోపాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేతకు సెస్ చైర్మన్ చిక్కాల పరామర్శ.

.తంగళ్ళపల్లి,(ప్రభాతవార్త. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆత్మకూరి చంటి యాదవ్ కు వారం క్రితం ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంప్ ఆఫీస్ ఆవరణలో ప్రోటోకాల్ విషయంలో లాటిఛార్జ్ అయినా సందర్భంలో చేతి మనికట్టు ఫ్యాక్చర్ కావడం జరిగింది. ఫ్యాక్చర్ అయిన విషయాన్ని తెలుసుకున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావ్ ఇంటికి వెళ్లి పరామర్శించి బాగోగులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, మనో ధైర్య కోల్పోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య, బిఆర్ఎస్ నాయకులు మోతె మహేష్, సిద్ధన్న, చంద్రం తదితరులు ఉన్నారు..



## రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారం

గంభీరావుపేట, (ప్రభాతవార్త):

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెవెన్యూ సదస్సుల ద్వారా గ్రామాల్లోని భూ సమస్యలు పరిష్కరించబడునున్నట్లు తహసిల్దార్ మారుతి రెడ్డి అన్నారు. రెవెన్యూ సదస్సుల రెండో రోజైన బుధవారం గంభీరావుపేట మండలం దమ్మన్నపేట, మల్లారెడ్డిపేట గ్రామాలలో సదస్సులు నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని భూ సంబంధించిన అర్జీలను అధికారులు స్వీకరించారు. రెండు గ్రామాల్లో నిర్వహించిన సదస్సుల ద్వారా ఆయా గ్రామాలకు సంబంధించి 152 దరఖాస్తులు వచ్చినట్లు తహసిల్దార్ తెలిపారు. గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో రెవెన్యూ సిబ్బంది ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న డి ఎస్పీ చంద్ర శేఖర్ రెడ్డి

ఇల్లంతకుంట,(ప్రభాతవార్త

రాజన్నసిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి మండలములోని కందికట్కూర్ రేణుక ఎల్లమ్మ ను బుధవారం దర్శించుకున్నారు. జాతర కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా గ్రామస్తులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలోస్థానిక ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు

# రెవెన్యూ సదస్సుల్లో.. రైతులు ఇచ్చిన దరఖాస్తులను వెనువెంటనే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మాకంగా చేపట్టిన భూభారతి కార్యక్రమంలో ఎక్కడ రైతుకు గుంట భూమి నష్టం జరగకుండా శాస్త్రీయ కోణంలో పరిశీలించి, గ్రామసదస్సుల్లో రైతులు ఇస్తున్న దరఖాస్తులకు వెనువెంటనే పరిష్కారం లభించాలని ఆ దిశగా రెవెన్యూ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆధేశించారు. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రెవెన్యూ సదస్సుల్లో రెండోవ రోజు కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం కనుకులగిద్దె గ్రామపంచాయితీ ఆవరణలో హుజురాబాద్ ఆర్డీవో రమేష్‌బాబుమండల తహసిల్దార్ కనుకయ్య, రెవెన్యూ సిబ్బంది నిర్వహించిన భూ భారతి గ్రామ సదస్సుకు కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. అక్కడికి భూ సమస్యలపై పలు కారణాలతో బుక్కులు, కాగితాలు చేతపట్టుకున్న రైతులను, రెవెన్యూ అధికారులను ఉద్దేశించి కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గత ధరణీలో దొర్లిన కొన్ని పొరపాట్లను ఎక్కడ భూభారతి తప్పులు దొర్లకుండా నిపుణుల చేత ఫార్మట్స్ నిర్ధారించి, శాస్త్రీయంగా భూభారతిని అమలలోకి తీసుకువచ్చారని, రైతులు ఎక్కడ కూడా వారికి పూర్వం వంశాపారపర్యంగా సంక్రమించిన భూములు కానీ, కొనుగోలు చేసిన భూములు కానీ, ఇతరత్ర పరంగా లభించిన భూములు కానీ, ఎక్కడ చిన్న సమస్య ఉన్న గ్రామ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని ఆ సమస్యకు వెంటనే పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ పమేలా సత్పతి రైతులకు సూచించారు. సదస్సులో వచ్చిన దరఖాస్తులను రెవెన్యూ అధికారులు పక్కగా రికార్డులో సరిచేయాలని, తహసిల్దార్ స్థాయిలో వెనువెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆధేశించారు. జూన్ 20వ తేది వరకు అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రైతులు వారి వారి గ్రామాలలో సదస్సులు నిర్వహిస్తున్న తరుణంలోనే అక్కడనే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఆయా గ్రామాలలో భూ సమస్యలు ఉన్న ప్రజలు రెవెన్యూ సదస్సులకు విధిగా హాజరై, దరఖాస్తులు సమర్పించుకోవాలని సూచించారు. కనుకులగిద్దె గ్రామానికి చెందిన పలువురు ఆర్జీదారుల సమస్యలను కలెక్టర్ పమేలా సత్పతి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు, అధికారులకు ఆమె రెవెన్యూ చట్టపరమైన కొన్ని అంశాలను పలు సూచనలు చేసారు. అధికారులు స్వీకరించిన దరఖాస్తులకు రైతులకు రషీదులు ఇవ్వాలని కలెక్టర్ ఆధేశించారు. రెవెన్యూ సదస్సుల్లో హెల్ప్‌డెస్క్ రిజిష్టర్‌లను కలెక్టర్ సునిశితంగా పరిశీలించారు. భూ సమస్యల వారిగా ఆర్జీలను వివరించాలని, అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేసారు. హుజురాబాద్ తహసిల్దార్ కనుకయ్య సంబంధిత రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, రెవెన్యూ సిబ్బంది నిర్వహిస్తున్న సదస్సును కలెక్టర్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసిల్దార్ యండి నవాజ్, ఆర్ఐలు శేఖర్, రంజీత్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, రైతులు పలువురు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను మోడీ ప్రభుత్వం నిలిపివేయాలి

## జిల్లా రౌండ్ టేబుల్ సమావేశంలో వామపక్ష పార్టీల నాయకుల డిమాండ్

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఆపరేషన్ కగార్‌ను మోడీ ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని వామపక్ష పార్టీల నాయకుల డిమాండ్ చేశారు. గోదావరిఖని భాస్కరరావు భవన్‌లో జిల్లా వామపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ.నరేష్ అధ్యక్షత వహించగా, సిపిఐ జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందం, సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐ.కృష్ణ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు దాముక లచయ్యలు మాట్లాడారు. ఆపరేషన్ కగార్ పేరిట కేంద్ర ప్రభుత్వం నరమేధాన్ని కొనసాగిస్తుందన్నారు. మావోయిస్టు పార్టీ కార్యకర్తలు, ఆదివాసీలు దాదాపు 500 మందికి పైగా ఈ హత్యాకాండలో మరణించారన్నారు. కేంద్రంలో ఆర్ఎస్ఎస్ బిజెపి నాయకత్వంలోని మోడీ ప్రభుత్వం దేశంలో ఉన్న చట్టాలు, నిబంధనలు, కానీ సాయుధ ఘర్షణలు సంబంధించిన నియమాలు కానీ ఏమాత్రం పట్టించుకోకుండా మావోయిస్టు పార్టీ నాయకులను, కార్యకర్తలను భౌతికంగా నిర్మూలించే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసీలను గురించి ఏమాత్రం పట్టించుకోకుండా నిరంకుశంగా వారిని కూడా హతమరుస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం సాగిస్తున్న ఈ దుశ్చర్యలను ఖండిస్తూ ఇప్పటికైనా కాల్పుల విరమణ ప్రకటించి, మావోయిస్టు పార్టీతో శాంతియుత చర్చలు జరపాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈనెల 14న హైదరాబాద్‌లో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వామపక్ష పార్టీల నాయకులు గౌతమ్ గోవర్ధన్, మహేశ్వరి, ఐ.రాజేశం, తోకల రమేష్, రామచందర్, కే.కనకరాజు, ఎం.దుర్గయ్య, చంద్రశేఖర్, సారయ్య, కరీం, సూర్య, ఎడ్ల రవికుమార్, బి.రాజనర్సు తదితరులున్నారు.

## సెర్ప్ కార్యక్రమాలు వేగవంతం చేయాలి

**జిల్లా సెర్ప్ ఎపిడి చరణ్ దాస్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మహిళా సంఘాలకు సంబం దించి సెర్ప్ ద్వారా అమలు అవు తున్న ఆయా కార్య క్రమాలు వేగవంతం చేయాలనీ జిల్లా సెర్ప్ ఎపిడి చరణ్ దాస్ అన్నారు. బుధ వారం వివఓల సమీక్ష సమావేశం జగిత్యాల రూరల్ మండలం సెర్ప్ కార్యాలయం లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు బ్యాంక్ లింకేజి, స్త్రీనిధి రుణాలు అందివ్వడం వాటి ద్వారా ఆదాయభివృద్ధి కార్యక్రమాలు చేసేలా ప్రణాళికలు అమలు చేయాలనీ తద్వారా మహిళలు కోటీశ్వరులు అయ్యేలా చూడాలనీ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా శక్తి కార్యమాలు విజయవంతం చేయాలనీ అన్నారు. ప్రతి సభ్యురాలు ఇన్సూరెన్స్ సౌకర్యం పొందేలా చూడాలని, గ్రామ, మండల సమాఖ్యల అడిట్ పూర్తి చేయించాలని, స్కూల్ డ్రెస్స్ లు సకాలంలో అందేలా చూడాలని, ఉల్లాస్ అప్ సర్వే చేయాలనీ అలాగే కొనుగోలు కేంద్రాలు ముగిసినందున టాబ్ డేటా పూర్తి చేయాలనీ అన్నారు. మండల పరిషత్ యం. పి. ఓ.వాసవి, మెడికల్ ఆఫీసర్ సౌజన్య, స్త్రీనిధి రీజినల్ మేనేజర్ రాంనారాయణ, ఎపియం వి. గంగాధర్, సీ. సీ. లు పి.గంగారం, బి. రవీందర్, బి. మరియా, అసిస్టెంట్ మేనేజర్లు రాణి, సాహిత్య, ఆయా గ్రామాల వి. ఓ. ఏ లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో కప్‌ను కైవసం చేసుకున్న కోరుట్ల జట్టు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ లో ముందు బ్యాటింగ్ చేసిన కోరుట్ల జట్టు 105 పరుగులు చేసి 106 పరుగుల లక్ష్యాన్ని ఎస్ కే ఎన్ ఆర్ జుట్టు ముందుంచింది సెకండ్ ఇన్ని దిగిన ఎస్ కె ఎన్ ఆర్ టీం 85 పరుగులు చేసి రన్నర్ అప్ జట్టుగా నిలిచింది టోర్నమెంట్లో కొరుట్ల విన్నర్ జట్టుకు చాంద్ పాషా చేతుల మీదుగా కప్పుతో పాటు 10,000 రూపాయలను బహుమతిగా ఇచ్చారు రన్నర్ అప్ జట్టుకు 5000 రూపాయలను ఆర్గనైజర్ రఘు చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది ఈ టోర్నమెంట్ జరిగేందుకు సహాయపడిన రవి సంతోష్ తేజ్ కార్తీక్ సింహాద్రి పలువురు అభినందించారు

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల నియోజకవర్గం పరిధిలోని సీఎం సహాయ నిధి ద్వారా లబ్ధి పొందిన 24 మంది లబ్ధిదారులకు 6 లక్షల 15 వేల 500 రూపాయల విలువ గల సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే క్వార్టర్స్ లో లబ్ధిదారులకు అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు. వెంట.మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్, కౌన్సిలర్లు నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యా సంస్థలను ప్రభుత్వం బాగు చేసి నాణ్యమైన విద్య అందించాలి

**ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త:




ప్రభుత్వ విద్యా సంస్థలను ప్రభుత్వం బాగు చేసి నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. తెలంగాణ చదువుల్లో మార్పు రావాలి!!ప్రభుత్వ బడులు నిలబడాలి చదువుల్లో అంతరాలు పోవాలనే లక్ష్యం తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో ప్రచార జాతను నిర్వహిస్తూ పెద్దపల్లికి చేరుకున్నారు. ప్రచార జాతకు యుటిఎఫ్, సిఐటియు, ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రభుత్వ విద్యా సంస్థల్లో నాణ్యమైన విద్య అందించకపోతే తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.నాగమణి, ఆర్.ధన మూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యం రావు, సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కళ్లేపల్లి అశోక్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.విష్ణు, కాంపల్లి లక్ష్మణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్, నవీన్ నాయకులు తదితరులున్నారు.

## స్థానిక ధరూర్ క్యాంప్ రామాలయం సమీపంలో వెలిసిన పెద్దమ్మతల్లి, పోతురాజుల విగ్రహం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కేంద్రాల్లో 9వ వార్డు రామాలయం సమీపంలో పెద్దమ్మ తల్లి పోతురాజుల విగ్రహం వెలిసాయి ఈ సందర్భంగా వార్డులోని ప్రజలు విశ్వహిందూ పరిషత్ నాయకులు భక్తులు ఉదయం నుంచి అక్కడికి చేరుకొని పెద్దమ్మతల్లి, పోతురాజుల విగ్రహాలకు పూజలను నిర్వహించారు భక్తులు మాట్లాడుతూ వార్డులోని ప్రజలు హిందూ బంధువులు వచ్చి పెద్దమ్మ తల్లి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించామని ఇదే ప్రదేశంలో ఆలయం నిర్వహించి అభివృద్ధి చేయాలని వారు కోరారు.

# డిలిమిటేషను శాస్త్రీయబద్ధంగా జరుగలేదు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



కరీంనగర్ లోని 60 డివిజన్లను 66 డివిజన్లుగా శాస్త్రీయత లేకుండా ముసాయిదా తయారు చేశారు, టౌన్ ప్లానింగ్ రెవెన్యూ అధికారులు,చివరకు ఐఏఎస్ అధికారులను సైతం తప్పుదారి పట్టించారనీ బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ తెలిపారు..బుధవారం కరీంనగర్ లో ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడారు..డివిజన్ లలో లేని ఓట్లను కలిపి ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారు.సాంకేతికత ఎంత పెరిగినా,బౌండరీస్ సరిగ్గా ఏర్పాటు చేయలేదు.దీనిపై కేంద్రమంత్రి బండి సంజయ్ ,రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్లు సమాధానం చెప్పాలన్నారు.మున్సిపల్ అధికారులు ఏర్పాటుచేసిన ముసాయిదా జాబితా చూస్తే ఆశ్చర్యంగా ఉంది,టౌన్ ప్లానింగ్ అధికారులకు నగరంపై పట్టు లేనట్టుగా కనిపిస్తోందన్నారు.అధికారులు తయారుచేసిన తప్పుడు ముసాయిదా జాబితా పై ఐఏఎస్ అధికారులు గుడ్డిగా ఎలా సంతకం చేశారో అర్థం కావడం లేదన్నారు.ముసాయిదా జాబితాలో పారదర్శకత కొరవడింది,వంద ఫీట్ల రోడ్డు,60 ఫీట్ల రోడ్లు హద్దులుగా డివిజన్ లను విభజించాలి,కానీ ఎక్కడా ఫాలో అయినట్టు కనిపించడం లేదన్నారు.కాంగ్రెస్,బిజెపిలకు ఓటమి భయం పట్టుకుంది,బిఆర్ఎస్ పాలనలో కరీంనగర్ గొప్ప నగరంగా అభివృద్ధి చెందిందన్నారు.2020 మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి 13 గెలిస్తే... కాంగ్రెస్ సున్నా స్థానాలకు పరిమితమైందన్నారు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కు సున్నా బిజెపి సింగిల్ డిజిట్ కే పరిమితమవుతుందన్నారు,శాస్త్రీయంగా ఉన్న డివిజన్లను ఎందుకు డిస్టర్బ్ చేశారు,అధికారులు తప్పు చేస్తే మేము కోర్టును ఆశ్రయిస్తాం అని అన్నారు.సిస్టంలో కొల్లాప్సి చేసేందుకే ఈ డీలిమిటేషన్,తప్పుడు ముసాయిదాపై కలెక్టర్ ని కలిసి అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతామన్నారు.కాంగ్రెస్ దళితులను చిన్నచూపు చూస్తుంది, నగరపాలక సంస్థ విడుదల చేసిన జాబితాలో ప్రతి డివిజన్లో 5000 ఓటర్లు ఉన్నట్టు చూపించినారు,కానీ వారు చూపించిన ఇంటి నెంబర్ల ప్రకారం ఓటర్ లిస్టును పరిశీలించగా కొత్తగా వారు తెలిపిన 20 డివిజన్ లో 3000 మరో డివిజన్ 63 లో 2000 ఓట్లు మాత్రమే ఉన్నాయన్నారు. 62 డివిజన్లో 8250 ఓట్లు ఉన్నాయి ఈ విధంగా 66 డివిజన్లో వారు చూపించిన ఓటర్ లిస్టు కు ఇప్పుడు కరీంనగర్లో అందుబాటులో ఉన్న ఓటర్ లిస్టు కు ఎక్కడ కూడా పొంతన కలవడం లేదన్నారు.ప్రభుత్వం,అధికారులు తూతూ మంత్రంగా రాత్రికి రాత్రి వారికి నచ్చిన విధంగా డివిజన్లను డిలిమిటేషన్ చేసి ప్రజలను నాయకులను అయోమయానికి గురి చేస్తున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకొని కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆమోదం పొందిన ఏదైనా ఏజెన్సీ తోని డీలిమిటేషన్ ప్రక్రియ చేపించవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని చల్ల హరి శంకర్ అన్నారు.మీడియా సమావేశంలో మాజీ బిఆర్ఎస్ కార్పొరేటర్లు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## భాగ్యనగరానికి సరఫరా అయ్యే తాగు నీరు ఎలాంటి కలుషితం అవడం లేదు

### -అదనపు కలెక్టర్ డి.వేణు

### -ఎల్లంపల్లి ప్రాజెక్టు ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అదనపు కలెక్టర్

గోదావరిఖని, ప్రభాతవార్త:



రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహా నగరానికి ఎల్లంపల్లి నుంచి సరఫరా చేసే త్రాగు నీటిలో ఎటువంటి కలుషిత పదార్థాలు లేవని అదనపు కలెక్టర్ డి.వేణు స్పష్టం చేశారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ డి.వేణు, హెచ్ఎండబ్ల్యూఎస్ సైట్ ఇంజనీర్, సంబంధిత అధికారులతో కలిసి ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, హైదరాబాద్ నగరానికి సరఫరా చేసే త్రాగు నీటి ముందుగా హెచ్ఎండబ్ల్యూఎస్ సైట్ ఇంజనీర్తో కలిసి పరిశీలించి అవసరమైన పరీక్షలు నిర్వహించి, హైదరాబాద్కు పంపే త్రాగు నీటిలో ఎటువంటి కలుషిత పదార్థాలు కల్వడం లేదని సైట్ ఇంజనీర్ రిపోర్ట్ ఇచ్చారని, శుభ్రమైన త్రాగునీటి సరఫరా హైదరాబాద్ నగరానికి ఎల్లంపల్లి నుంచి సరఫరా చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. నీటిపారుదల శాఖకు సంబంధించి సుమారు 70 ఎకరాల అసైన్డ్ భూమి కబ్జాకు గురైనట్లు, ఇక్కడ ఎటువంటి అనుమతులు లేకుండా చేపల చెరువు (ఫిష్ పాండ్) వేసినట్లు గమనించామని, ప్రభుత్వ భూముల కబ్జా చేసి చేపల చెరువు వేసిన వారిపై పోలీస్ కేస్ నమోదు చేశామని, 70 ఎకరాల ప్రభుత్వ భూమిని మళ్ళీ స్వాధీనం చేసుకోవాల్సిందిగా ఈఈ నీటి పారుదల శాఖ అధికారికి ఆదేశాలం జారీ చేశామని అదనపు కలెక్టర్ తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి మోటార్ల ద్వారా నీటి లిఫ్ట్ చేసి చేపల చెరువులో కలుపుతున్నారని, మోటార్లకు విద్యుత్ సరఫరా నిలిపివేయాలని మత్స్య శాఖ అధికారులు ఎన్పిడిసిఎల్కు సమాచారం అందించారని, అక్రమంగా జరుగుతున్న నీటి ఎత్తిపోతల వ్యవస్థ పూర్తి స్థాయిలో తొలగించేందుకు నీటి పారుదల శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, అంతర్గాం తహశీల్దార్, మత్స్య శాఖ సహాయ సంచాలకులు, ఈఈ నీటిపారుదల శాఖ, రామగుండం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగమ్మ తల్లి బోనాల జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

గంగమ్మ తల్లి బోనాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపమని జగిత్యాల జిల్లా వాణి నగర్, బిగ్ బజార్, బోయవాడ, పురానిపేట లో గంగమ్మ తల్లి బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువల జ్యోతి లక్ష్మణ్,నాయకులు,ప్రజలు పాల్గొన్నారు ..ప్రతీ ఇంటి నుంచి బోనాన్ని ఎత్తుకొని మహిళలు ఆలయానికి బయల్దేరారు. అనంతరం గంగమ్మ తల్లికి నైవేద్యాన్ని సమర్పించుకున్నారు..



## సురేందర్ రావు కు నివాళులర్పించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మాజీ జెడ్పి వైస్ చైర్మన్ వొద్దినేని హరిచరణ్ తండ్రి శ్రీ వొద్దినేని సురేందర్ రావు ఇటీవల పరమపదించారు. ఈ సందర్భంగా ఆయన దశ దినకర్మ కార్యక్రమం హరిచరణ్ రావు నివాసంలో నిర్వహించబడింది. సురేందర్ రావు చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ . మాజీ మంత్రివర్యులు రాజేశం గౌడ్ . అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు, స్థానికులు పాల్గొని సురేందర్ రావు గారికి ఘనంగా నివాళులు అర్పించారు.



# కరీంనగర్ వార్త

## ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఇంటి నిర్మాణం

### -కూల్చివేసిన జిపి అధికారులు

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూరు మండల కేంద్రంలోని గ్రామ గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో ప్రభుత్వ భూమి లో అనుమతులు లేకుండా గ్రామానికి చెందిన వ్యక్తి అక్రమంగా ఇంటి నిర్మాణాన్ని చేపట్టగా మండల జిపి అధికారులు బుధవారం కూల్చివేశారు. ఎంపీ ఓ కిరణ్ కుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శి రేవంత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మానకొండూరు గ్రామానికి చెందిన బొల్లం అరుణ్ అనే వ్యక్తి గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలోని (ఆ బాది భూమి ) ప్రభుత్వ భూమిలో ఎటువంటి టి జి బి పాస్ అనుమతి లేకుండా ఇంటి నిర్మాణం చేపడుతున్నారని గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు జిల్లా కలెక్టర్ ప్రజావాణి యందు ఫిర్యాదు చేశారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను నిలిపివేయాలని మూడు సార్లు నోటీసులు జారీ చేయడం జరిగింది. అయినప్పటికీ నిర్మాణాలను నిలిపివే యకపోవడంతో జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పోలీస్ భద్రతతో అక్రమ కట్టడాలను జెసిబి యంత్రం ద్వారా నేలమట్టం చేయ డం జరిగిందని తెలిపారు. గ్రామపంచాయతీ అనుమతి లేకుండా నిర్మాణం చేపడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిపి అధికారులు హెచ్చరించారు. దీంతో నిర్మాణాలను కూల్చివేయవద్దంటూ అధికారులతో బాధిత కుటుంబ సభ్యులు మొరపెట్టుకున్న అధికారులు ఎట్టకేలకు కూల్చివేశారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

### -మానకొండూర్ తహసిల్దార్ విజయ్ కుమార్

మానకొండూర్, ప్రభాతవార్త :



భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం అమల్లో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని మానకొండూరు తాహసిల్దార్ విజయ్ కుమార్ తెలిపారు. బుధవారం మానకొండూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో భూభారతి రెవెన్యూ సదస్సును చేపట్టారు. గ్రామంలోని ప్రజలు భూ సమస్యల పరిష్కారం కోసం 142 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ.. మండల రైతులు తమ భూ సమస్యలను రెవెన్యూ సదస్సులో పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవాబ్ తాసిల్దార్ సమ్మయ్య, ఆర్ ఐ ప్రీతి, కవ్వంపల్లి రాములు, రెవెన్యూ సిబ్బంది బాబుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతితో త్వరలోనే రైతుల సమస్యలను పరిష్కరిస్తాం

## -- తహశీల్దార్ వెంకట్ రెడ్డి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యల పరిష్కారం కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతితో రైతుల సమస్యలను పరిష్కరిస్తామని జమ్మికుంట మండల తహశీల్దార్ నల్ల వెంకట్ రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని తనుగుల గ్రామంలోని రైతు వేదికలో



భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించామని ఆయన తెలిపారు. తనుగుల రైతు వేదికలో బుధవారం ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సుకు గ్రామంలోని రైతులు 100 దరఖాస్తులను అందించారని తెలిపారు. రైతు సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని, దీనిపై ప్రజలకు గతంలోనే అవగాహన కల్పించడం జరిగిందని, ఇప్పుడు కూడా ప్రతి గ్రామంలో జరగబోయే భూభారతి సదస్సుకు ముందురోజే మా సిబ్బంది ఆ గ్రామంలో ఉన్న రైతులకు అవగాహన కల్పించి వారికి అప్లికేషన్లు అందించడం జరుగుతుందని, రైతు సమస్యలను అప్లికేషన్ ద్వారా సదస్సులో అందిస్తే సరిపోతుందని తహశీల్దార్ తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో సదస్సు నిర్వహించడం, రైతులు సహకరించడం శుభసూచకమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకట్ రెడ్డి, డిప్యూటి తహశీల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు సత్యనారాయణ, గడ్డం శంకర్, ఎంపిఎస్ఓ, రెవిన్యూ సిబ్బంది, సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ, కానిస్టేబుల్ లపై సస్పెన్షన్ వేటు వేయాలి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

దళితుడిపై దౌర్జన్యం చేసిన ఎస్ఐ, కానిస్టేబుల్ లను సస్పెండ్ చేయాలని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలో దళిత ఐక్య వేదిక నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బత్తుల మహేందర్ పై ఎస్ఐ భార్గవ్, కానిస్టేబుల్ కొట్టిన వీడియోలు బయటికి వస్తే పోలీస్ శాఖ చర్యలు తీసుకున్నట్టు, కానిస్టేబుల్స్ ను అటాచ్ చేయడం చాలా బాధాకరం అన్నారు. వారిపై సస్పెన్షన్ వేటు వేయకుండా కేసులు నమోదు చేయకుండా బదిలీ చేయడం సరికాదని, నిర్మల్ లో ఒక రైతును ఈడ్చుక వెళ్లిన ఏఎస్ఐ 24 గంటలు గడవకముందే ఆ జిల్లా ఎస్పీ సస్పెండ్ చేయడం జరిగిందని, 20 రోజులు గడిచినా కూడా అనేక ఫిర్యాదులు చేస్తున్న కూడా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, బదిలీ చేసి చర్యలుగా భావిస్తే ఎలా అని అన్నారు. దళిత సంఘాల నమ్మకాన్ని వమ్ము చేయకూడదని అన్నారు. పోలీసు ఉన్నతాధికారులు ఇప్పటికైనా సస్పెన్షన్ చేయాలని, లేనియెడల జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటి రాష్ట్ర ఇంచార్జి సంపత్, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకట్ స్వామి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి మారపల్లి శ్రీనివాస్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు తునికి వసంత్, మాజీ బార్ ప్రెసిడెంట్, మాజీ ఏజిపి అందె వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాది కొత్తూరి రమేష్, టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ జీడి రవితేజ, న్యాయవాది శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



# తుమ్మనపల్లిలో ప్రణవ్ ఆదేశాలతో స్మశాన వాటిక పనుల ప్రారంభం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలో బుధవారం స్మశాన వాటిక పనులు ప్రారంభమయ్యాయి. గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా స్మశాన వాటిక వద్ద సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యేవారు. ప్రజల సమస్యలను కాంగ్రెస్ నాయకులు, పెద్దలు హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు దృష్టికి తీసుకెళ్లారు.



ప్రజల ఇబ్బందులు తెలుసుకున్న ఆయన సొంత ఖర్చుతో పనులు చేయిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం బుధవారం ప్రణవ్ బాబు స్మశాన వాటిక పనులను ప్రారంభించారు. దీంతో ఎన్నో ఏళ్లుగా సమస్యల తో బాధపడుతున్న ప్రజలు బాధలు తీర్చడానికి సొంత ఖర్చుతో ప్రణవ్ బాబు ముందుకు రావదాంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సమస్యలను తీర్చడానికి ప్రణవ్ బాబు ప్రభుత్వం నుండి నిధులు కోసం ఎదురుచూడకుండా సొంత డబ్బులు పెట్టి అభివృద్ధి చేస్తుండడంతో ప్రణవ్ బాబుకు గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. గత సంవత్సరం నుండి హుజురాబాద్ నియోజకవర్గంలోని 5 మండలాలల పరిధిలోని అనేక గ్రామాలలో ఆయా ప్రజల విజ్ఞప్తుల మేరకు దేవాలయాలు, చర్చీలు, మసీదులు, స్మశాన వాటికలు, నిరుపేద పిల్లల చదువుకు ప్రణవ్ తన సొంత ఖర్చులతో చేయూతను అందించడం పట్ల హుజురాబాద్ నియోజకవర్గంలో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది.

# మిత్రుని కుటుంబానికి తోటి మిత్రుల సహాయం

## కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం శంభునిపల్లి గ్రామానికి చెందిన జనగాని సుభాష్ గౌడ్ తాటిచెట్టు నుండి ప్రమాదవశాత్తు పడి మరణించారు. ఆయన మరణానంతరం ఆయన కుటుంబం క్లిష్ట పరిస్థితుల్లో ఉండగా ఆయన చిన్ననాటి స్నేహితులు, పదవ తరగతి (1995-96) బ్యాచ్ స్నేహితులు



అండగా నిలిచారు. వారు సుభాష్ కుమారుడి పేరుతో 52,000 రూపాయల విలువైన బ్యాంక్ ఫిక్స్డ్ డిపాజిట్ ను ఏర్పాటు చేసి అతని కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా సుభాష్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని మిత్రులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాట్ల కుమారస్వామి, కనుకుంట్ల శ్రీనివాస్, పెంట వీరస్వామి, సామ్రాజ్యం, యుగంధర్ రెడ్డి, కనుకుంట్ల రాజు, మాట్ల కుమార్, రామ్‌శెట్టి జయప్రకాష్, బండి రాజ కిషోర్, గొట్టే శ్రీనివాస్, గట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఘటన స్నేహితుల మధ్య ఉన్న అద్భుతమైన బంధాన్ని, వారు ఒకరికొకరు ఎంత అండగా ఉంటారో తెలియజేస్తుంది. సుభాష్ గౌడ్ కుటుంబానికి అతని స్నేహితులు అందించిన ఈ మద్దతు నిజంగా అభినందనీయం అని, వారి స్నేహబంధం, సానుకూల చర్యలు ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలిచాయి. ఈ సందర్భంగా సుభాష్ గౌడ్ కుటుంబం తమ కృతజ్ఞతలు తెలియజేసింది. వారి స్నేహితుల మద్దతుకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు.

# అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ గృహాలు

## -- కాంగ్రెస్ ఇంచార్జీ ప్రణవ్

వీణవంక, ప్రభాత వార్త:

అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ గృహాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. బుధ వారం వీణ వంక మండలం లో నీ చల్లూరు,నర్సింహుల పల్లి గ్రా.మాల్లో ప్రభుత్వం అర్హులైన లబ్ది దారులకు గృహాలు మంజూరి కాగా హుజురాబాద్ నియోజక వర్గ ఇంఛార్జి ఒడితల ప్రణవ్ ముఖ్య అతిథిగా పంపిణీ చేశారు అనంతరం చల్లూరు లో పలువురు లబ్ధిదారుల గృహాలు భూమి పూజ చేశారు.ఆయన అర్హులై నా ప్రతి పేదకు ప్రభుత్వం ఇందిరమ్మ గృహాలు మంజూరి చేస్తుందని ,ఇతర పార్టీ ల అపోహాలు నమ్మవద్దన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు సాహెబు హుస్సేన్ ,రఘుపాల్ రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షుడు లక్ష్మణ్,సీనియర్ నేత ఏలే మధుసూదన్,మండల యూత్ ఉపాధ్యక్షుడు సోహెల్,నేతలు ఆ జాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు



# హుజూరాబాద వార్త



# భూ భారతి సదస్సులో రైతులకు మరింత అందుబాటులోకి భూమి రికార్డులు

## -- హన్మకొండ ఆర్డిఓ రమేష్ రాథోడ్

కమలాపూర్, ప్రభాత వార్త:

భూ భారతి సదస్సులో రైతులకు మరింత అందుబాటులోకి భూమి రికార్డులు అని హన్మకొండ ఆర్డిఓ రమేష్ రాథోడ్ పేర్కొన్నారు. కమలాపూర్ మండలం గూనిపర్తి గ్రామంలో భూభారతి కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ




సదస్సు నిర్వహించబడింది. ఈ సదస్సుకు హన్మకొండ ఆర్డిఓ రమేష్ రాథోడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అదనంగా కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్, వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, డిప్యూటి తహశీల్దార్ శోభారాణి, కాంగ్రెస్ నాయకులు కడారి వెంకటేష్, కూచన నర్సింగం తదితరులు ఈ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు, భూములకు సంబంధించిన సమస్యలు, భూభారతి వెబ్‌సైట్ ద్వారా రైతులకు లభించే ప్రయోజనాల గురించి చర్చించడం జరిగింది. భూ భారతి వెబ్‌సైట్ రైతులకు ఎలా ఉపయోగపడుతుందో, వారి సమస్యలను ఎలా పరిష్కరిస్తుందో వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులకు మరింత అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు వారి భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి, భూభారతి వెబ్‌సైట్ వినియోగం గురించి మరింత అవగాహన కల్పించడం జరిగింది.

# పేదింటి కల,సాకారం దిశగా ఇందిరమ్మ ఇల్లు..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి,ఇందిరమ్మ కాలని గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇందిరమ్మ కమిటీ సభ్యులతో పాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముగ్గు పోసే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు చోటు మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష ్యం, ప్రజా ప్రభుత్వంలో సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన సాగుతుంది అని అన్నారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ఆరు గ్యారంటిలను అమలు చేస్తున్నామని అన్నారు. అనంతరం ఇందిరమ్మ లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కాలని కమిటి సభ్యులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం రచన, కొంపెల్లి శ్యామ్, కొండ రాజు,పొన్నం కనుకయ్య,అడిగొప్పుల రాము,గ్రామ మహిళలు కారంపూరి కమల,అడిగొప్పుల యమున,మాందాటి శారద,దికొండ జ్యోతి, బైరీ మోనిక, సంపతి శ్యామల,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

,,,,,,,,,,,,,,,,,,,,

# ప్రజలు ప్రశాంత వాతావరణంలో పండగలను జరుపుకోవాలి

**పెద్దపల్లి డిసిపి కరుణాకర్**
**గోదావరిఖని వన్‌టౌన్‌లో పీస్ కమిటీ మీటింగ్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:






ప్రజలు ప్రశాంత వాతావరణంలో పండగలను జరుపుకోవాలని పెద్దపల్లి డిసిపి కరుణాకర్ సూచించారు. బక్రీద్ సందర్భంగా గోదావరిఖని ఎసిపి మడత రమేష్ ఆధ్వర్యంలో గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో వన్‌టౌన్, టూటౌన్, రామగుండంసర్కిల్ పరిధిలోని ముస్లిం, హిందూ, క్రిస్టియన్ మతపెద్దలతో పీస్‌కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ బక్రీద్ సందర్భంగా పశువుల రవాణాలను అనుమతి లేకుండా, వెటర్నరీ డాక్టర్ సర్టిఫికెట్ లేకుండా చేయవద్దని అన్నారు. పశువుల కాళేబరాలను, పశువుల వ్యర్థాలను బయట పడేయకుండా మున్సిపాలిటీ వారు ఏర్పాటు చేసే డిస్పోజల్ వాహనాలు, కవర్‌లలో మాత్రమే వేయాలని సూచించారు. అనుమతి లేకుండా ప్రజలకి ఇబ్బంది కలిగించే విధంగా బహిరంగప్రదేశాలలో పశువుల వధ చేసే వారిపై, పశువులను అక్రమంగా రవాణా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొంతమంది యువత బక్రీద్ సందర్భంగా అతి ఉత్సాహంతో సోషల్ మీడియాలో వదంతులు ప్రచారం చేసి అల్లర్లు గొడవలకు పాల్పడే విధంగా కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పశువుల అక్రమరవాణా జరిగే అవకాశం ఉండే ప్రాంతాలలో విస్తృతమైన పెట్రోలింగ్ చేయడం జరుగుతుందని అన్నారు. పశువుల అక్రమ రవాణా జరుగుతుందని చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోరాదని, తమంతట తాముగా వెళ్లి వాహనాలను ఆపడం గానీ, పరిశీలించడం గానీ చేసి అనవసర ఉద్రిక్తతలకు కారణమైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఏదైనా సమాచారం ఉన్నట్లయితే స్థానిక పోలీస్ అధికారులకు, డయల్ 100కు ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు. మతఘర్షణ లకలిగేలాగా సమస్యలు సృష్టించే వారిపై ప్రత్యేక నిఘా, సోషల్‌మీడియాలో మతాలను, కులాలను, ఒకరినొకరు కించపరుస్తూ గాని, లేనిపోని అబద్ధపు పుకార్లను సృష్టించి ఎవరైనా సోషల్ మీడియాలో పోస్టులు పెడితే వారిపై సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ నిఘా ఉంటుందని అన్నారు. పండుగ సందర్భంగా ప్రజలు శాంతియుతంగా, ఒకరితోఒకరు కలసిమెలసి ఉండాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలు, ప్రజా శాంతికి భంగం కలిగించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి, టూటౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద రావు, రామగుండం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్ఐలు రమేష్, భూమేష్, ఉదయ్‌కిరణ్, సంధ్యారాణితదితరులు పాల్గొన్నారు.


# జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు బాలికలు చిత్తశుద్ధితో కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

గోదావరిఖని, ప్రభాతవార్త:



బాలికలు తమ జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని, ప్రతి రోజూ రెగ్యులర్ గా లక్ష్యం వైపు కొంత సమయం సాధన చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బాలిక సాధికారత వర్క్ షాప్‌లో పాల్గొన్న 120 మంది బాలికలు జీవితంలో గొప్ప స్థాయికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎన్టిపిసి ఈడిఎం ఆడిటోరియంలో నిర్వహించిన బాలికా సాధికారత మిషన్ వర్క్ షాప్ 2025 ముగింపు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా పరిధిలో ఎన్టిపిసి సంస్థ ఏర్పాటు చేసి 50 సంవత్సరాల పాటు నిర్విరామంగా ప్రజలకు అవసరమైన



విద్యుత్ ఉత్పత్తి విజయవంతంగా చేస్తూ దేశ అభివృద్ధికి బాటలు వేయడం పట్ల తనకు పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ఎన్టిపిసి సంస్థను సమర్థవంతంగా నిర్వహిస్తున్న యాజమాన్యానికి, ఉన్నత అధికారులు, సిబ్బందికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. బాలికా సాధికారత మిషన్ వర్క్ షాప్ 2025 క్రింద 120 మంది బాలికలకు 30 రోజుల పాటు శిక్షణ అందించారని తెలిపారు. బాలికలు శిక్షణ ముగిసిన తర్వాత మంచి ఆత్మవిశ్వాసం స్పష్టంగా తెలుస్తోందని, ఇట్టి మార్పు సాధ్యం చేసిన ఎన్టిపిసి సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. బాలికా సాధికారత మిషన్ వర్క్ షాప్ 2025 ను పూర్తి చేసుకున్న బాలికలు ఇతరులకు ఆదర్శంగా నిలవాలని, రాబోయే 5,10 సంవత్సరాల తర్వాత 120 మంది బాలికలు గొప్ప స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. వర్క్ షాప్ విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషించిన సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ఎన్టీపీసీ సంస్థ అనేక మంచి పనులు చేస్తుందని, వీటికి విస్తృత ప్రచారం కల్పించాలని, అదే విధంగా ప్రజలలో ఎన్టిపిసి ఏం చేయడం లేదు అనే అభిప్రాయాన్ని తొలగించేందుకు కృషి చేయాలని, మనం చేసే మంచి పని ప్రజలకు చేరడం కూడా అంతే ముఖ్యమని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ ఈడి చందన్ కుమార్ సమంత, రాఖీ సమంత, బిజొయ్ కుమార్ సిక్దర్, సింగ రాయ్, బాబర్ సలీం పాషా, ప్రవీణ్ చౌదరీ, వేముగంటి యుగేందర్ రావు తదితరులున్నారు.

# సింగరేణి ఆర్జీ 2ను సందర్శించిన జిఎం సేఫ్టీ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ2 ఏరియాలో రామగుండం రీజియన్ జిఎం సేఫ్టీ ఎస్. మధుసూదన్ బుధవారం సందర్శించారు. ఏరియా ముఖ్య అధికారులతో సమావేశమై ఏరియాలో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రక్షణ చర్యలపైన చర్చించి పలు సూచనలు చేశారు. రామగుండం రీజియన్ జిఎం సేఫ్టీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటి సారిగా ఏరియాకు వచ్చిన ఆయనను ఏరియా ముఖ్య అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం ఎం.రాముడు, ఏరియా సేఫ్టీ అధికారి ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, డిజిఎం పర్సనెల్, అధికారప్రతినిధి అనిల్‌కుమార్, డీజీఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, డీజీఎం పర్స్చేజ్ పండరీనాథ్, ఏరియా సర్వేఅధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ, పర్యావరణ అధికారి సురేష్ బాబు, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జే.సునీతా, అశ్వనీ పాల్గొన్నారు .

# స్ఫూర్తి పురస్కారానికి మాదిరెడ్డి కావ్యశ్రీ ఎంపిక

గోదావరిఖని, ప్రభాతవార్త:



మాదిరెడ్డి ఇందుమతి భాస్కర్‌రావు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మాదిరెడ్డి నాగరాజ్ కుమార్తె మాదిరెడ్డి కావ్యశ్రీ వసుంధర విజ్ఞాన వికాస మండలి స్ఫూర్తి పురస్కారానికి ఎంపికైంది. ఆమె తాత భాస్కర్ రావు స్ఫూర్తితో వారి ట్రస్ట్ ద్వారా గోదావరిఖనిలో అనేకమైన సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. కరోనా మహమ్మారి వలన వారి తండ్రి మృతి చెందితే వారి మరణాంతరం చారిటబుల్ ట్రస్ట్ సేవలు ఆగిపోవద్దు అనే ఉద్దేశంతో ఆ బాధ్యతలు తీసుకొని గోదావరిఖనిలో ఉన్నన్ని రోజులు తమ ట్రస్ట్ ద్వారా అనేక సేవలు, సహాయాలు చేసి అనంతరం హైద్రాబాద్‌లో స్థిరపడటంతో అక్కడ మాదిరెడ్డి ఇందమతి భాస్కర్ రావు ట్రస్ట్ ద్వారా కుటుంబ సభ్యుల సహకారంతో సేవలు చేయడంతోపాటు తనకు తెలిసిన కళ రంగంలో ముందుకు సాగుతూ అనేక మందికి శిక్షణను ఇస్తూన్న తరుణంలో కావ్య శ్రీ సేవలను గుర్తించి వసుంధర విజ్ఞాన వికాస మండలి ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. వసుంధర విజ్ఞాన వికాస మండలి సామాజిక, సంస్కృతిక, 2చైతన్య వేదిక స్ఫూర్తి 32వ వార్షికోత్సవం సందర్భంగా కావ్య శ్రీకి హైద్రాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఈ నెల 10న పురస్కారాన్ని అందుకోనున్నారు. ఈ సందర్భంగా ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ హార్షం వ్యక్తం చేశారు. తనను ఈ పురస్కారానికి ఎంపిక చేసిన వసుంధర విజ్ఞాన వికాస మండలి కావ్యశ్రీ కృతజ్ఞతలు తెలిపారు .

## పెద్దపల్లి వార్త



# పదవీ బాధ్యతలు చేపట్టిన జిఎం సేఫ్టీకి సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి రామగుండం రీజియన్ సేఫ్టీ జిఎంగా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎస్.మధుసూదన్‌ను జిడికె 11వ గని అధికారులు, సిబ్బంది బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పూలబొకే అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గని ఏజంట్ చిలక శ్రీనివాస్, గని మెనేజర్ బి.మల్లేశం, సేఫ్టీ అధికారి మల్లేష్, కొమురయ్యతదితరులున్నారు.

# బిజెపి పర్యావరణ పరిరక్షణ కమిటీ జిల్లా కన్వీనర్‌గా జంగా చక్రధర్ రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



బిజెపి పర్యావరణ పరిరక్షణ కమిటీ జిల్లా కన్వీనర్‌గా జంగా చక్రధర్ రెడ్డి నియమితులయ్యారు. బిజెపి పర్యావరణ పరిరక్షణ కమిటీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్‌గా జంగా చక్రధర్ రెడ్డిని నియమిస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో పర్యావరణాన్ని పరిరక్షించడానికి ఈ కమిటీ కృషి చేస్తుందని సంజీవరెడ్డి తెలిపారు. జిల్లా కన్వీనర్‌గా ఎన్నికైన చక్రధర్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, పర్యావరణ సమతుల్యత కోసం పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. మొక్కలు నాటడంతోపాటు వాటిని సంరక్షించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నియంత్రించాలని, సమాజంలో ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఈ నెల 5వ తేదీన పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రెండు నెలల పాటు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలియజేశారు. తన నియమకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా బహుజన రక్షణసమితి జిల్లా అధ్యక్షుని జన్మదినవేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



బహుజన రక్షణ సమితి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు అల్వాల రాజేందర్‌ను పుట్టిన రోజు వేడుకలను పెద్దపల్లి జిల్లా కేంద్రంలో డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డిజెఎఫ్) పెద్దపల్లి నియోజకవర్గం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాండ్ర సదానందం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనతో కేక్ కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డిజెఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కల్లపెల్లి కుమార్ మాట్లాడుతూ రాజేందర్ ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని, రానున్న కాలంలో ఇంకా అభివృద్ధి చెందాలని కోరుతున్నామని అన్నారు. డీజేఎఫ్ జాతీయ కార్యదర్శి లక్ష్మణ్ రాజేందర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొంకురి ఎల్లయ్య, వెన్నంపల్లి శ్రీనివాస్, జబర్దస్త్ శ్రీకాంత్, రజక సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి రామ్మూర్తి తదితరులున్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేరే దాకా పోరాటం ఆగదు

### కరీంనగర్ మాజీ ఎంపీ వినోద్ కుమార్

**మల్యాల, ప్రభాతవార్త** కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీ నెరవేరేదాక ప్రజల పక్షాన ప్రభుత్వంతో కొట్లాడుతూనే ఉంటామని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు, కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు, బుధవారం ఆయన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ తో కలిసి రంగపేట నుండి కరీంనగర్ వెళ్తున్న క్రమంలో మల్యాల మండలం రాంపూర్ లో చౌరస్తా వద్ద ఉన్న రైతులను చూసి ఆగి వారితో కాసేపు ముచ్చటించారు, ఈ సందర్భంగా బాగున్నారా, వ్యవసాయం ఎలా ఉంది అని అడగ్గా, పలువురు రైతులు తమకు రైతుబంధు, రుణమాఫీ కాలేదని కరెంటుకష్టాలు మొదలయ్యాయని , పండించిన పంట కూడా సరిగా కొ్న టలేరని కెసిఆర్ సర్కారు ఉన్నప్పుడే రైతులకు అన్ని విధాల బాగుండేదని పేర్కొన్నారు, ప్రభుత్వానికి బిఆర్ఎస్ పార్టీ తరఫున కొంత సమయం ఇస్తున్నామని వాళ్లు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే రాబోయే రోజుల్లో ఉద్యమ తరహాలో ప్రతిపక్ష పార్టీ పాత్ర పోషించడంతో పాటు ప్రజలు రైతుల పక్షాన ఉద్యమం చేపటక తప్పదని మాజీ ఎంపీ వినోద్ కుమార్ అన్నారు, అంతేకాకుండా



రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీకే మంచి రోజులు రానున్నాయని ఆయన రైతులకు భరోసా ఇచ్చారు, కార్యక్రమంలో పార్టీ నాయకులు ఓరుగంటి రమణారావు కృష్ణారావు, కొండపలకల రామ్మోహన్ రావు, జక్కుల నాగరాజు, బద్దం తిరుపతిరెడ్డి, జనగం శ్రీనివాస్, పులి వెంకటేశం ,నరేందర్ రెడ్డి బద్దం తిరుపతి రెడ్డి, క్యాతం భూపతిరెడ్డి, సుదర్శన్ పాల్గొన్నారు

# రుక్మాపూర్ లో బంగారు రైతు అవగాహన సమావేశం

చొప్పదండి ప్రభాతవార్త,



మండలంలోని రుక్మాపూర్ రైతు వేదికలో బంగారు రైతు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తాజామాజీ ఎం పి పి చిలుక రవీందర్ హాజరై ఆయిల్ ఫాం పంటల సాగునుద్దేశించి మాట్లాడుతూ గోల్డ్రాప్ కంపనీ ఆద్వర్యంలో లోహియా గ్రూపే ఆఫ్ కంపనీ సౌజన్యంతో ఫాంఆయిల్ తోటల పెంకం కోసం రైతులకు ప్రభుత్వం ఇచ్చే రాయితీలు అనగా అంతర పంటలకి గాను ఎకరకి 4200 ఆర్థిక సహాయాన్ని అందింస్తున్న విషయాన్ని తెలియజేస్తూ పండించిన పంటనుకూడా కంపనీ వారే మార్కెటింగ్ చేసేభాద్యను తీసుకొని పంటను కొనేందుగాను గ్యారంటీ కార్డుని అందిస్తుందని చెప్పారు. వ్యవసాయం చేయుటలో ఏఏపంటలు వేయాలి, ఏపంటలు వేస్తే లాభాలు ఎలావుంటాయో వాటిని బేరీజు వేసుకొని వాటిని క్షణ్ణంగా తెలుకొని ఒక అవగాహనతో ఈ ఫాంఆయిల్ పంటలపై మొగ్గుచూపాడు. మన గ్రామంలో ఆయిల్ పామ్ పంటను పండి స్తున్న నేటి సన్మానగ్రహీత ముద్దసాని నారాయణ అభినందనలను తెలియజేస్తూ వారిని ఆదర్శంగాతీసుకొని అత్యధికంగా రైతులు ఈ ఫాంఆయిల్ పండించుటకు ముందుకొచ్చి పంటల్ని బాగా పండించి అధికమైన లాభాలనుగడిస్తూ రైతురాజుగా జీవిస్తూ రైతురాజుగా మరో క్రొత్త తరానికి నాంది పలికి రైతేరాజు అనే నూతన యుగాన్ని సృష్టించాలని కోరుకుంటూన్నాని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అదికారిని కవిత, లోహియా మేనేజర్ హరీష్, ఫీల్డ్ ఆఫీసర్ వంశీ కృష్ణ, ముద్దసాని నారాయణ, కర్రే అఖిల్ రైతులు తదితరులుపాల్గొన్నారు.

# ప్రతీ నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు

రామడుగు ప్రభాతవార్త,

ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని వారందరూ ఆనందంతో ఉన్నారని మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేణి తిరుమల మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ అన్నారు ఈ మేరకు మండలంలో ఇందిరమ్మ లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి వారు మాట్లాడారు. గ్రా మాల్లో ప్రతీ ఇంటికి తిరిగి ఎలాంటి రాజకీయ ప్రలోభాలు లేకుండా సరైన లబ్ధిదారులకు మా త్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని తెలిపారు ఎక్కడ కూడా అవకతవకలు జరగకుండా చూసు కోవాలన్నారు. లబ్ధిదారులు సైతం ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఇళ్లు నిర్మించుకో వాలన్నారు. అంతకుముందు మండల నాయ కులు రామడుగు, కొక్కరకుంట, వన్నారం, గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో, రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, జవ్వాజి



హరీష్ మాజీ ఎంపీపీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరివేని తిరుమల తిరుపతి వైస్ చైర్మన్ పిండి సత్యం వెన్నెరాజ మల్లయ్య రామడుగు కార్యదర్శి శ్రీనివాస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాడే శంకర్ పంజాల శ్రీనివాస్ గౌడ్ ఇంద్రమ్మ కమిటీ మెంబర్స్ కర్ణ శీను పొన్నం మల్లేశం బత్తిని అజయ్ రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ తదితరులు పాల్గొన్నారు

# గంధరగోళంగా లేకుండా ప్రజలకు అనుకూలంగా డివిజన్ల పునర్ విభజన చేపట్టాలి

### ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్

**గోదావరిఖని, ప్రభాతవార్త.** గంధరగోళంగా లేకుండా ప్రజలకు అనుకూలంగా డివిజన్ల పునర్ విభజన చేపట్టాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఎండార్స్మెంట్ ద్వారా మే 31న రామగుండం నగరపాలక సంస్థలో (60) వార్డులుగా ప్రకటన చేయడం, దానికి సంబంధించి ప్రభుత్వం జిఓ 269 ప్రకారం వార్డుల విభజన జరిగిందని తెలిపారు. రామగుండం నగర పాలక సంస్థలోని ప్రస్తుత 33వ డివిజన్‌లోని నూతనంగా 41వ డివిజన్‌గా మారుతున్న తరుణంలో 14267 నుండి 14 2 సిరిస్‌ని పూర్తిగా అవగాహన లేని అధికార యంత్రాంగం తొలగించడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు రామగుండం నగర పాలక సంస్థ ఏ పద్ధతి ప్రకారం డివిజన్ లను పునర్ విభజన చేసారని కనీసం డివిజన్లో సర్వే కూడా చేయకుండా ప్రజా అభిప్రాయం లేకుండా కేవలం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో లో కుర్చొని వారికి ఇష్టం వచ్చినట్లు చేర్పులు మార్పులు చేసుకున్నారా అని ప్రశ్నించారు.33వ డివిజన్ లో సుమారు ఎనిమిది వందల ఇండ్లు వరకు పూర్తిగా దళిత సామాజిక వర్గం చెందిన వారి ఇండ్ల సిరీస్ను తొలగించారని, మరి ఇది అవగాహనా లేకనా లేక కావాల్సి దళితుల పట్ల వివక్షన అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గంధరగోళంగా డివిజన్ల పునర్ విభజన చేసారని, అధికారులు వెంటనే అల్ పార్టీ ప్రజాసంఘాల, స్వచ్ఛంద సంస్థల సమావేశం ఏర్పాటు చేసి ప్రజలకు అనుగుణంగా పునర్ విభజన జరగాలని డిమాండ్ చేశారు.

## సమ్మర్ కోచింగ్ క్యాంప్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్.

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** గత నెల రోజులుగా జగిత్యాల బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఓల్డ్ హై స్కూలు లో కోచ్ విశ్వ ప్రసాద్ శిక్షణలో కోచింగ్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. శిక్షణలో పాల్గొన్న క్రీడాకారులకు డబుల్ లీగ్ టోర్నమెంట్ నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డాక్టర్ జి. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇదే విధంగా ప్రాక్టీస్ చేస్తూ జాతీయ స్థాయిలో పాల్గొని జగిత్యాల జిల్లాకు పేరు తీసుకు రావాలన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. విజేతలు మొదటి స్థానం శ్రీ చరణ్ జట్టు, రెండవ స్థానం శ్రీరామ్ జట్టు, మూడవ స్థానంలో నాయక్ జట్లు నిలిచాయి.

## చొప్పదండి వార్త



# భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

### మండల తహసీల్దార్ నవీన్ కుమార్



**చొప్పదండి ప్రభాత వార్త,** రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని మండల తహసిల్దార్ పి నవీన్ కుమార్ అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని కొలిమికుంట గ్రామపంచాయతీలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడారు.నూతన భూభారతి చట్టం 2025 రెవెన్యూ గ్రామసభలను రైతులు సద్వినియోగంచేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 20 వరకు మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సు నిర్వహించి భూ సమస్యలు ఉన్న రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ శ్రీనివాస్,ఆర్ఐ లు త్రిపాల్ సింగ్, జి. మోహన్ రెడ్డి కొలిమికుంట మాజీ సర్పంచ్ శ్రీ. తాళ్ళపల్లి సుజాత శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ కోటేష్ వార్డు సభ్యులు, గ్రామ రైతులు ప్రజలు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్ని గ్రామాలలో భూభారతి సదస్సులను నిర్వహించాలి

చొప్పదండి ప్రభాతవార్త,



రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులను అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహించాలని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యువజన విభాగం ఇన్చార్జి మాజీ మండల శాఖ అధ్యక్షులు బంధారపు అజయ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు రెవెన్యూ గ్రామ పరిధిలో నిర్వహిస్తే మిగిలిన గ్రామాల ప్రజలు ఇబ్బందుల గురవుతారని అన్ని సమస్యలు చెప్పుకునే అవకాశం వారికి రాదని గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తేనే వారి సమస్యలు చెప్పుకునేందుకు వీలవుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని చెప్పుకునే ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కోరారు

# శ్రీ దుర్గా దేవాలయం తృతీయ వార్షికోత్సవ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :

పట్టణంలోని శ్రీ దుర్గాదేవి మందిరం (కాలేజ్ గ్రౌండ్) మూడవ వార్షికోత్సవం పాలెపు రామకృష్ణశర్మ వైదిక నిర్వహణలో ఘనంగా జరిగింది. ఆలయంలో ఉదయం నుండి పూజా కార్యక్రమంలో భాగంగాగణపతి పూజ, పుణ్యా వచనం, నవగ్రహ కలశ స్థాపన,చండీ హోమం, పూర్ణాహుతి నిర్వహించి, మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేపట్టారు. దేవాలయ తృతీయ వార్షికోత్సవ కార్యక్రమంలోరాష్ట్ర కార్యవర్గ సభ్యులు నవీన్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకోగా, ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. మమత పిల్లల హాస్పిటల్ వైద్యులు మమత పిల్లల హాస్పిటల్ మిట్టపల్లి రాజేష్ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పెండడెం గణేష్, ఆలయ నిర్వాహకులు, భక్తులు, బిజెపి, బీజేవైఎం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి నిరుపేదకు సొంతింటిని నిర్మిస్తాం

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి–ప్రభాతవార్త:

నిరుపేదలకుస్వంత ఇంటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేస్తుందని, ప్రతి నిరుపేదకు సొంత ఇంటి ని నిర్మిస్తామని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలంలోని సనుగుల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బుధవారం భూమి పూజ చేశారు. అనంతరం యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చౌడలమ్మ కళ్యాణ మహోత్సవం పాల్గొని అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసుకొనేవారు 400 ఎస్ఎఫ్ట్ తగ్గకుండా 600 ఎస్ఎఫ్ట్ మించ కుండా నిర్మాణం చేసుకోవాలన్నారు. ఇంటి నిర్మాణం మొదలు పెట్టిన నాటి నుండి దశల వారీగా నిధులు మీ మీ బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు.ప్రజా ప్రభుత్వం ఎర్పాడిన నాటి నుండి అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అమలు చేస్తూ ముందుకు పోతున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 ఉచిత విద్యుత్,500 సిలిండర్,10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ,2 లక్షల వరకు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏం చేసింది అనే



వారికి ఈ పథకాలు అమలు చెంప పెట్టులాం టిదన్నారు.ఎన్నికలప్పుడు మ్యానిఫెస్టోలో పెట్టకున్నా సన్నం బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. దేశంలో పేద ప్రజలకు ఉపయోగపడే ప్రతి ఒక్క పథకాన్ని ప్రారంభం చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, మాజీ జడ్పిటిసి సభ్యులు నాగం కుమార్, పొద్దుపొడుపు లింగారెడ్డి,నాయకులు మ్యాకల గణేష్, ముస్కు ముకుంద రెడ్డి, రామిడి సాయి, ఎగోలపు శ్రీనివాస్, సురేందర్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు తీవ్ర అన్యాయం

### తహశీల్దార్‌కు బిజెపి వినతిపత్రం

రుద్రంగి ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బిజెపి నాయకులు అన్నారు.హమిలు ఇవ్వడమే కానీ అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలియదని ఎద్దేవా చేశారు.బుధవారం రుద్రంగి బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కర్ణావత్తుల వేణు ఆధ్వర్యంలో రైతుల సమస్యలు తీర్చలని అలాగే కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కర్ణావత్తుల వేణు,ఓబీసీమోర్చా జిల్లా అధ్యక్షుడు నంద్యాడపు వెంకటేష్ మాట్లాడుతూ,ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతుందని కనీసం వ్యవసాయనికి పెట్టుబడి పెట్టే స్థితిలో లేని రైతుకి తక్షణమే రైతుబభరోసా విడుదల చేయాలని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో భాగంగా ఎకరానికి 15 వేల రైతుభరోసా తక్షణమే రైతు ఖాతాలో జమ చేయాలని అలాగే రైతులందరికీ పూర్తి రుణమాఫీ చేయాలని మరియు ప్రతి క్వింటాలకి 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనేక సంవత్సరాలుగా వ్యవసాయ రంగంలో సబ్సిడీ కింద రైతులకు చెందిన వ్యవసాయ పనిముట్లు కూడా రైతులకు అందించాలని కోరారు.అకాల వర్షాల వల్ల వన్యప్రాణుల వల్ల రైతుల ధాన్యం నష్టపోతుందని వర్షాకాలం ప్రారంభం అయిన ఇప్పటికి కొనుగోళ్లు పూర్తి కలెవని వెంటనే ధాన్యం కొనుగోళ్ళను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నంద్యాడపు వెంకటేష్,తల్లపెల్లి బాలకిషన్ రావు,గండి శ్రీనివాస్,అల్లూరి రవీందర్ రెడ్డి,మొగుళ్ల శ్రీహరి,బలగం శ్రీధర్,అక్కినపల్లి నర్సయ్య,బోయ నర్సారెడ్డి,బుక్య నరేష్,మంచే వసంత్,దర్శనం లింగయ్య,లౌవుడ్య శ్రీనివాస్,మోతే నితిన్,పాల్గొన్నారు.

# వైద్యారోగ్య రంగంలో తెలంగాణ సాధిస్తున్న ప్రగతి స్ఫూర్తిదాయకం

### - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

### - 65 మంది లబ్ధిదారులకు

### సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

వేములవాడ, ప్రభాతవార్త:

వైద్యారోగ్య రంగంలో తెలంగాణ సాధిస్తున్న ప్రగతి ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా మారిందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. వేములవాడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 65 మంది లబ్ధిదారులకు మంజూరైన 28లక్షల 48వేల విలువజేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మెడికల్ హబ్‌గా మారిందని, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్య శ్రీ



పరిమితిని రూ.5లక్షల నుంచి రూ.10లక్షల వరకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటుకున్నారని తెలిపారు. పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వేములవాడ ప్రాంతంలో ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి సిఎంఆర్ఎఫ్, ఎల్ఓసి ద్వారా ఇప్పటి వరకు 20 కోట్ల పైచిలుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.

# బోర్‌వెల్ మోటార్ ప్రారంభం

గోదావరిఖని, ప్రభాతవార్త:

లక్ష్మీపురంలో శ్రీ కృష్ణ జై శ్రీరామ యాదవ సంఘం ఆధ్వర్యంలో బీరన్న ఉత్సవాలు, గుడికి సంబంధించి రూ.1.60లక్షలతో ఏర్పాటు చేసిన బోర్‌వెల్ మెటార్‌ను కాంగ్రెస్ మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రస్తుత ఎమ్మెల్యే ఇచ్చి మాట ప్రకారం 1.60లక్షల రూపాయలు అందజేసి బోర్‌వెల్ మోటార్ ఏర్పాటు చేశారని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గట్ల రమేష్, నాయకులు మెండ మహేందర్ యాదవ్, పెద్ద గొల్ల మెండ ఐలయ్య, సంఘం అధ్యక్షులు కేశవేని గొల్ల కురుమ కోర కొమురయ్య, శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ మోతుకు సంజీవ్, మాజీ కార్పొరేటర్ కందుల సతీష్, దబ్బెటా మల్లేష్, సందవేన శ్రీనివాస్, కేశవేన వెంకటేష్, కేశవేన రాకేష్, వేల్పుల అజయ్, గౌస్ తదితరులున్నారు.



# వేములవాడ వార్త



## చందుర్తి ఎస్సైగా రమేష్

చందుర్తి, జూన్ 4: ప్రభాతవార్త:



చందుర్తి ఎస్సైగా జిల్లెల రమేష్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్సైగా బాధ్యతలు నిర్వహించిన అంజయ్య వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా బదిలీపై వెళ్లారు. వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై రమేష్ చందుర్తికి బదిలీపై వచ్చి బుధవారం బాధ్యతలు చేపట్టారు, ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ చందుర్తి మండలం లో శాంతి భద్రతల పరిరక్షణకు తనవంతుగా కృషి చేస్తానన్నారు, గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు.

## సన్న వడ్లకు బోనస్ ఇవ్వాలి

### -బిజెపి మండల అధ్యక్షులు విజేందర్

చందుర్తి, జూన్4: ప్రభాతవార్త:



సన్న వడ్లకు ప్రభుత్వం ప్రకటించిన 500 బోనస్ ఇవ్వాలని చందుర్తి మండల బిజెపి అధ్యక్షులు మొకిలే విజేందర్ అన్నారు. చందుర్తి మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాల్ కి 500 రూపాయల బోనస్ ఇస్తామని ప్రకటించి ఇప్పటివరకు ఎలాంటి బోనస్ ఇవ్వనందున వెంటనే రైతుల ఖాతాలో బోనస్ వేయాలని డిమాండ్ చేస్తూ తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, నాయకులు చిలుముల హన్మయ్య చారి, చింతకుంట గంగాధర్ ,చింతకుంట సాగర్, సిరికొండ తిరుపతి, మర్రి రాజు, తిరుపతి,భూమరాజం,మల్లేశం, లక్ష్మయ్య,రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులకు భారీ స్పందన

చందుర్తి జూన్ 4 ప్రభాతవార్త:



భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి రెవెన్యూ సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తుందని చందుర్తి తహసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలంలో బుధవారం మూడపల్లి, ఆసి రెడ్డి పల్లె గ్రామాల్లో నిర్వహించిన భూభారతి సరస్సులకు భారీ స్పందన లభించింది, ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ మూడపల్లి గ్రామంలో 84, ఆసిరెడ్డి పల్లి గ్రామంలో 55 వివిధ భూ సమస్యలపై మొత్తం 138 దరఖాస్తులను స్వీకరించినట్లు ఆయన తెలిపారు,ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీలత,ఆర్ఐలు శ్రీనివాస్, మహేందర్,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మంథని వార్త

# భూ సమస్యలకు ఇక శాశ్వత పరిష్కారం

### సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని రూరల్ ప్రభాతవార్త:

భూ సమస్యలన్నీ ధరణి చట్టంతోనే వచ్చాయని, తమ ప్రభుత్వం తీసుకొస్తున్న భూభారతి చట్టం ద్వారా నిఖార్సైన రికార్డులు తయారు చేసి రైతుల భూములకు శాశ్వత పరిష్కారం చూపుతామని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథని మండలం గుంజపడుగు గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో తహసిల్దార్ కుమారస్వామి, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ రైతుల భూములు సర్వే చేయించి సంపూర్ణంగా సరిహద్దులు గుర్తించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయడమే ఈ చట్టం లక్ష్యమన్నారు. ఈ నెల 20వ తేదీ వరకు జరిగే రెవెన్యూ సదస్సులను రైతులు వినియోగించుకోవాలని కోరారు. రెవెన్యూ సదస్సుల్లో రైతులు తమ భూ సమస్యలపై తగు పత్రాలతో దరఖాస్తు



చేసుకోవాలని కోరారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ యంత్రాంగం భూ భారతి చట్టం అమలుపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్ఐ అనిల్ కుమార్, రెవెన్యూ సిబ్బంది సతీష్, వరలక్ష్మి, మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పేదలకు ఉచిత న్యాయ సహాయం

### సీనియర్ సివిల్ జడ్జి భవాని

మంథని రూరల్ ప్రభాతవార్త:

మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యాన పేదలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నట్లు మంథనిసీనియర్ సివిల్ జడ్జ్ వి.భవాని పేర్కొన్నారు,మంథని మండలం గుజపడుగు గ్రామంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడిన ఆమె ఈనెల 14 న నిర్వహించనున్న లోక్ అదాలత్ లో రాజీకి అవకాశం ఉన్న కేసులను ఇరు వర్గాల మధ్య అవగాహన తో పరిష్కరించే అవకాశాన్ని వీనియోగించుకోవాలని కోరారు,పేద ప్రజలు న్యాయ సహాయం కోసం కోర్టులకు రావచ్చని పేర్కొన్నారు,బార్ అసోషియేషన్ ఉపాధ్యక్షులు కె.రఘోత్తం రెడ్డి,పౌరుల హక్కులు భాధ్యతలు,చట్టాల పట్ల అవగాహన కల్పించారు,తహసీల్దార్ కుమార స్వామి భూభారతి,భూ చట్టపరమైన అంశాల పట్ల అవగాహన



కల్పించారు,మంథని ఏస్.ఐ డి.రమేష్ సైబర్ చట్టాలు,మారక ద్రవ్యాలపై మాట్లాడారు,న్యాయ వాదులు శశిభూషణ్ కాచె,కటకం శ్రీ నివాస్ రైతు సంబంధించిన చట్టపరమైన ఆశాలపై మాట్లాడారు. పిఎసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్,లోక్ అదాలత్ సభ్యులు కనుకుంట్ల స్వామి తోపాటు మహిళలు,రైతులు పాల్గొన్నారు

## బదిలీపై వెళ్తున్న అధికారికి ఆత్మీయ సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 ఏరియా రెస్క్యూ సూపరింటెండెంట్ విధులు నిర్వహించి

కైనెనీ బ్లాక్ ప్రాజెక్ట్ అధికారిగా బదిలీపై వెళ్తున్న బి.మాధవ రావును జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో అఫిషియేటింగ్ జిఎం ఎం.రాముడు, ఏరియా అధికారులతో కలిసి బుధవారం సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో వివిధ హోదాలలో సంస్థ పురోభివృద్ధికి కృషి చేసి, రెస్క్యూ సూపరింటెండెంట్‌గా ఎంతో సమర్థవంతంగా పని చేసి కైనెనీ బ్లాక్ ప్రాజెక్ట్ అధికారిగా బదిలీ వెళ్తున్న ఆయనకు అభినందనలు తెలియజేస్తూ అక్కడ కూడా ఇదే విధమైన పని విధానాన్ని అవలబించి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వకీల్‌పల్లి గని ఏజెంట్ ఎ.నెహ్రూ, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బదోపాధ్యాయ, రెస్క్యూ సూపరింటెండెంట్ జి.రాజేందర్ రెడ్డి, ఎస్ఇ బేస్ వర్క్ షాప్ జనార్ధన్, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, ఐటీ ప్రోగ్రామర్ అశ్వని తదితరులు పాల్గొన్నారు.

## రోస్టర్ రిజిస్టర్లను తనిఖీ

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఆర్జీ 1 ఏరియాలో ఎస్టీ ఉద్యోగులకు రోస్టర్ విధానంలో పదోన్నతులు జరుగుతున్నాయా అని తెలుసుకునేందుకు రోస్టర్ రిజిస్టర్లను సంస్థ ఎస్టీ చీఫ్ లైజన్ ఆఫీసర్ వీసం కృష్ణ, వారి బృందం బుధవారం తనిఖీ చేశారు. రోస్టర్ విధానంలో ఎస్టీ ఉద్యోగులకు పదోన్నతులు జరుగుతున్నాయా... లేదా... అనే విషయాలపై రిజిస్టర్లను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ అసోసియేషన్ ప్రతినిధులు డి.పంతులు, ఎ. భాస్కర్ రావు, బూక్య నాగేశ్వరరావు, ఆర్జీ 1 ఏరియా అధికారులు ఎజియం ఐఇడి ఎ.ఆంజనేయులు, డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, ఆర్జీ 1 ఎస్టీ లైజన్ ఆఫీసర్ కారం పద్మ, జయపాల్ జాదవ్, బి.శ్రీనివాస్ నాయక్, శ్రావణ్ కుమార్, హన్మంత రావు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని మడక గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు గోషిక లింగమూర్తి కూతురు వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి వారి వెంట కేటీఆర్ సేన పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ నాయకులు గుండేటి ఐలయ్య,ఆవుల రవీందర్,గోషిక స్వామి,అంబాల కుమార్,సంపత్,నరేష్, శ్రీను, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్‌గా ఇనుముల

మంథని ప్రభాతవార్త:



జాతీయ లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్( ఎల్ ఐ వో) తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనారాయణ ను నియమిస్తూ లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ జాతీయ కార్యదర్శి పొన్నం రవీందర్ బుధ వారం నియామకం ఉత్తర్వులు అందించారు.హైదరాబాద్ లో జరిగిన ఈ కార్యక్రమంలో లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ ద్వారా తెలంగాణ రాష్టంలో సంస్థ కార్యక్రమాలను విస్తరించాలని, లీగల్ అవేర్నెస్, న్యాయవాదుల సంక్షేమ కార్యక్రమాలు,లీగల్ సెమినార్లు, న్యాయ సలహా క్యాంపులు,సంస్థ ఆధ్వర్యంలో ప్రజా ప్రయోజనాల వాజ్యాల దాఖలు, సంస్థ ఆధ్వర్యంలో అధికార, న్యాయ మరియు ప్రభుత్వ సంస్థలకు వినతులు ఇవ్వడం మరియు స్థానిక న్యాయవాదులను జిల్లా తో పాటు లీగల్ కమిటీల్లో నియామకం చేయాలని ఆ నియామకం ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా హైకోర్టు న్యాయవాది ఆలే నర్సింహా ను నియమిస్తూ ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా తమకు పదవీ ఇచ్చి ప్రోత్సాహం అందించిన లాయర్స్ ఇండియా ఆర్గనైజషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి పొన్నం రవీందర్ ను శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.

## సమాజాన్ని మార్చే సత్తా మహిళలకు ఉంది

మంథని ప్రభాతవార్త:



సమాజాన్ని మార్చగలిగే సత్తా మహిళలకు ఉందని, మహిళలనుకుంటే ఏదైనా సాధిస్తారని రేగొండ మండలం ఎస్సై సాకాపురం దివ్య పేర్కొన్నారు. బుధవారం చందనాపూర్ పాఠశాలలో చదువుతున్న మంథని మండలం బెస్తపల్లి గ్రామానికి చెందిన ధర్మాజీ శ్రీజ, ధర్మాజీ శృతి విద్యార్థినీలు పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు, బెస్తపల్లి గ్రామానికి చెందిన మహిళా ఎస్సై సాకపురం దివ్య వారిని అభినందించి, ఘనంగా శాలువతో సన్మానించి సత్కరించారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పెన్నులు బహుమతి చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ... కష్టపడితేనే జీవితంలో అనుకున్నది సాధించవచ్చుని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బెస్తపల్లి, దుబ్బపల్లి, చందనాపూర్ గ్రామ గంగపుత్ర కుల సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మల్యాపూర్‌లో రెవెన్యూ సదస్సు

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం మండలంలోని మల్యాపూర్ బుధవారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఆర్డీఓ గంగయ్య హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా భూ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రెవెన్యూ సదస్సులను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం తహశీల్దార్ దత్తు ప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్లు ఈశ్వర్, కోటేశ్వర్ రావు, గిర్దవార్లు ఇంతియాజ్, రాజేందర్, సంపత్ కుమార్, సీనియర్ సహాయకులు శ్రీవాణి, చంద్రశేఖర్ తదితరులున్నారు.

# భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి

### ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. భూ భారతి నూతన రెవిన్యూ చట్టం అమల్లో భాగంగా ధర్మపురి మండలంలోని దోనూర్ గ్రామంలో బుధవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాటాడుతూ రైతుల నుండి భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను అధికారులు స్వీకరించి క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి, నోటీసులను జారీ చేసిన తదుపరి చర్యలు తీసుకుంటారని వివరించారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, రెవెన్యూ సదస్సుల్లో



తగు సలహాలు సూచనలు సైతం తీసుకుంటారని పేర్కొన్నారు. బుగ్గారం మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామని అన్నారు. రైతులు భూ భారతి చట్టాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

---

# పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే విజయ రమణారావు

### ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించిన ముదిరాజ్ సంఘం నాయకులు

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలో ముదిరాజు కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి నూతన విగ్ర ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా బుధవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మండల నాయకులతో కలిసి పెద్దమ్మ తల్లిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ముందుగా ముదిరాజ్ కుల సంఘం నాయకులు ఎమ్మెల్యే విజయ రమణారావు ను స్వాగతం పలికి ఘనంగా సన్మానించినారు అనంతరం పెద్దమ్మతల్లి చిత్రపటాన్ని బహూకరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి దయతోటి ముదిరాజులు ప్రజలు రైతులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అందరిపై పెద్దమ్మ తల్లి దీవెనలు ఉండాలని వారన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ ఎంపిటిసి బోడ కుంట చిన్నస్వామి పడాల రాజు కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు సిరి శెట్టి రాహుల్, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, ఓదెల గౌడ సంఘం అధ్యక్షులు నాగపురి రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి రజనీకాంత్, వంగ శ్రీనివాస్, నోముల సాగర్ రెడ్డి ముదిరాజు కుల సంఘం అధ్యక్షులు ఆలయ నిర్వహణ కమిటీ తదితరులు పాల్గొన్నారు

---

## సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### -ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన జిల్లా వైద్యాధికారి

ఎండపల్లి, ప్రభాతవార్త:



సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంది ఎప్పటికప్పుడు వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నీ సందర్శించి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు నాన్ కమ్యూనికేబుల్ వ్యాధులు, జ్వర సర్వేలు చేయాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని వైద్య సిబ్బందికి పలు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు లవ కుమార్, డిపివో రవీందర్, సిహెచ్ఓ జగన్నాథం, సూపర్వైజర్ మురళి, శ్యామ్ , శ్రీధర్, శ్రీనివాస్, మనోరమ్మ ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్పి, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోవదను నిషేదించాలి

ప్రభాతవార్త ఏటూరు నాగారం. :

గోవధను నిషేధించాలని ,గోవుల మాంసాన్ని విక్రయించే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి అన్నారు. వచ్చే బక్రీద్ పండుగకు గోవుల మరియు ఒంటెల మాంసాన్ని విక్రయించరాదని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. హిందువులు గోవులను దేవతలుగా పూజిస్తే వాటిని వధించి హిందూ ధర్మానికి భంగం కలిగించే విధంగా చేయడం మంచిది కాదన్నారు.

## సమస్య పరిష్కరించకుండా చుట్టూ తిప్పుకుంటూ ఇబ్బందులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



తన సమస్య పరిష్కరిచకుండా వెల్ఫేర్ ఆఫీసర్ చుట్టూ తిప్పుకుంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని భూపాలపల్లికి చెందిన అంతడుపుల నాగమణి తన గోడును వెల్లబుచ్చుకుంది. తన భర్త అర్జున్ కేకే 6వ ఇంక్లయిన్‌లో ఉద్యోగం చేసి 2014లో రిటైర్డు అయ్యాడని తెలిపింది. 2024 సెప్టెంబర్ నెలలో మరణించారని పేర్కొంది. గోదావరిఖని సిఎంపిఎఫ్ కార్యాలయంలో తన సమస్యను పరిష్కరించకుండా వెల్ఫేర్ ఆఫీసర్ గత తొమ్మిది నెలల నుంచి చుట్టూ తిప్పుకుంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. దీనిపై వార్త విలేఖరి రిసెప్షనిస్ట్‌ను వివరణ కోరగా, మీరెవరు అంటూ దురుసుగా ప్రవర్తించి, నీకు దిక్కు ఉన్న చోట చెప్పుకో అని సమాధానం ఇచ్చారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

### ట్రైనీ ఎస్ఐపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా సైదాపూర్ ట్రైనీ ఎస్ఐ భార్గవ్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ గద్దల శశిభూషణ్ డిమాండ్ చేశారు. ట్రైనీ ఎస్ఐ భార్గవ్ అధికార మదంతో చెవిటి వ్యాడైన దళిత యువకుడు బత్తుల మహేందర్‌ను అకారణంగా విచారణ రక్షి తంగా కులంపేరుతో దూషించి కొట్టాడని ఆరోపించారు. పోలీసు వ్యవస్థకు మచ్చ తెచ్చే విధంగా ట్రైనీ ఎస్ఐ భార్గవ్‌ను కొంత మంది పోలీసు అధికారులు కాపాడుతున్నారని ఆరోపించారు. వెంటనే ట్రైనీ ఎస్ఐపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి ఉద్యోగం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

---

# ధర్మపురి వార్త

## భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

### -జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

గొల్లపల్లి, ప్రభాతవార్త:



రైతులు భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. గొల్లపల్లి మండలం లో నిదట్నూర్ లో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టం ద్వారా రైతులకు కావాల్సిన సేవలను అందించాలని కలెక్టర్ సూచించారు. సాదా బైనామా, పిఒపి, భూ విస్తీర్ణంలో మార్పులు, చేర్పులు, పాసు పుస్తకాల అందజేత తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. సమస్యల పరిష్కారం దిశగా రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సాధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ వరంధన్, అర్ ఐ జీవన్, అనూష ,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించిన ట్రైనీ ఎస్సైపై చర్యలు తీసుకోవాలి

### -చెన్న కుమారస్వామి డిమాండ్

ఎండపల్లి, ప్రభాతవార్త:

కులం పేరుతో దూషించిన సైదాపూర్ ట్రైనీ ఎస్సై భార్గవ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఉమ్మడి వెల్గటూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్న కుమారస్వామి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా సైదాపూర్ ట్రైనీ ఎస్సై భార్గవ్ దళిత యువకున్నీ అకారణంగా విచక్షణారహితంగా కులం పేరుతో దూషిస్తూ భౌతిక దాడి చేయడం హేయమైన చర్య అని, చట్టాన్ని పరిరక్షి ంచాల్సిన బాధ్యతా యుతమైన అధికారి హోదాలో ఉండి చట్టాన్ని ఉల్లంఘించి కుల అహం కారంతో విర్రవీగుతున్న ట్రైన్ ఎస్సైని తక్షణే విధుల నుంచి తొలగించి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## రైతులు ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి కరుణ

గొల్లపల్లి, ప్రభాతవార్త:

పట్టా దార్ పాస్ పుస్తకం కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కరుణ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్టర్ లో డిజిటల్ పట్టాదార్ పాస్ పుస్తకం కలిగిన ప్రతి రైతు నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి ని తెలిపారు. ఆధార్ తో దేశంలోనే ప్రతీ రైతుకు 14 నెంబర్లతో విశిష్ట సంఖ్య (యానిక్ కోడ్) ని కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలని సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాజెక్టును చేపట్టినట్టు తెలిపారు. భూమి ఉన్న ప్రతీ రైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరములతో కూడిన సమాచారంతో రైతు యొక్క ఆధార్ సంఖ్యను అనుసంధానం చేయడం ద్వారా ఈ ఫార్మర్ ఐడి కేటాయించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు కు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేయడం జరుగుతుందని పీఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడత లబ్ధి పొందేందుకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. రైతు విశిష్ట సంఖ్యను (ఫార్మర్ ఐడి) పొందుటకు ఆధార్ కార్డ్, డిజిటల్ పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ తో లింక్ చేయబడిన మొబైల్ నెంబర్ను తీసుకుని రైతు వేదిక లో ,లేదా స్థానికంగా అందుబాటులో ఉండే వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలి : కలెక్టర్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

ప్రభుత్వ ఆసుపత్రులపై అన్ని వర్గాల ప్రజలకు ప్రగాఢ విశ్వాసాన్ని





కల్పించాలని, రోగులకు మానవత దృక్పతంతో సేవలు అందించాలని అప్పుడే ప్రభుత్వ ఆసుపత్రులవైపు ప్రజలు చూస్తారని వైద్య సిబ్బంది ప్రజల్లో అవగాహన కల్పించి సర్కారు ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యులను అదేశించారు. బుధవారం హుజురాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఆసుపత్రిలో అడుగుపెట్టిన వెంటనే వివిధ విభాగాలలో ఉన్న డయాలసిస్ కేంద్రం, ఐసియు, ఓపి వార్డులను నిశితంగా పరిశీలించారు. అనంతరం నవజాత శిశువుల వార్డు సందర్శించి, చిన్న పిల్లలకు వచ్చిన వివిధ ఆరోగ్య సమస్యల పట్ల వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం లేబర్ రూం, వార్డులను సందర్శించి, గర్భిణీ స్త్రీలు, బాలింతలతో కలెక్టర్ చాలాసేపు మాట్లాడారు. ఆసుపత్రి సిబ్బంది వారికి అందిస్తున్న సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. తల్లిపాల ప్రాముఖ్యతను సాధారణ ప్రసవాలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి, అక్కడికి వచ్చే మహిళలకు భరోసా కల్పించాలన్నారు. ఇతర వార్డులను సందర్శించి, రోగులతో మాట్లాడారు. ఆసుపత్రి స్థితిగతులపై సమావేశం మందిరంలో కలెక్టర్ పమేలా సత్పతి వైద్యులను, వైద్యసిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్యసేవలు అందించేందుకు అవసరమైన సిబ్బంది, ఖాళీలను సమర్పించాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్‌ను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యను మరింత పెంచాలని, సాధారణ ప్రసవాలకు అత్యధిక ప్రాదాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు ముందస్తు జాగ్రత్తలు సూచించాలని వైద్య సహాయం అవసరమనుకుంటే గర్భిణీలను ప్రసవ గడుపుకంటే ముందే ఆసుపత్రిలో ముందస్తుగా చేర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో ఆప్తమాలజీస్ట్, రేడియాలిస్ట్, డెంటిస్ వంటి విభాగాల వారిగా ఓపిల సంఖ్యను పరిశీలించారు. నెల వారి నివేదికలను సమీక్షించారు. వైద్యులు, వైద్య సిబ్బంది రోగుల పట్ల మానవీయ కోణంలో వ్యవహరించి, వారికి సేవలు అందించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆధేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ప్రైవేట్ మెడికల్ షాపులలో వేల రూపాయల ఖర్చుతో కొనుగోలు చేస్తున్నారని కలెక్టర్ విచారం వ్యక్తం చేసారు. ముఖ్యంగా బిపి, షుగర్ సంబంధిత మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నప్పటికి ప్రైవేట్‌లో కొనుగోలు చేయడం దురదృష్టకరమని ఆమె అన్నారు. ఈ మందుల కొనుగోలుపై ప్రజల్లో అవగాహన కల్పించి, ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఉచితంగా మందులు తీసుకునేలా వైద్యులు కృషి చేయాలని ఆమె సూచించారు. నవజాతి శిశువులు పిల్లల సేవల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య మహిళా క్యాంపును వెంటనే ప్రారంభించాలని, మెప్మా, ఐకెపి సిబ్బంది ద్వారా ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షల పట్ల మహిళలకు అవగాహన కల్పించి, క్యాంపులు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ హెల్త్ క్యాంపుల ద్వారా సుమారు 50వేల రూపాయల ఖర్చు చేసే 47రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తున్న విషయం గ్రామీణ, పట్టణ మహిళల్లోకి తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు. 40 సంవత్సరాల వయస్సు దాటిన మహిళకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి బిపి, షుగర్, థైరాయిడ్ వంటి వారికి మందులు అందించాలని ఆన్నారు. ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిసిహెచ్ చంద్రశేఖర్, ఆసుపత్రి సూపరిండెంట్ నారయణ రెడ్డి, ఆర్ఎంవో రమేష్, సూపరిండెంట్ శ్రీకాంత్ రెడ్డి, డిప్యూటి డిఎం ఆండ్ హెచ్‌వో చందు, ఆర్డివో రమేష్‌బాబు, మున్సిపల్ కమీషనర్ కె సమ్మయ్యలతో పాటు ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో గందరగోళం

**-నర్సులు, నర్సింగ్ సూపరిండెంట్ మధ్య ఘర్షణ**

**-కలెక్టర్‌కు పిర్యాదు చేసిన నర్సింగ్ సూపరిండెంట్**

**-ఆసుపత్రి సూపరిండెంట్ కు పిర్యాదు చేసిన మేల్, ఫిమేల్ నర్సులు**

**-ఉన్నత అధికారుల దగ్గరికి వెళ్లిన నర్సుల పంచాయతీ**

**-విచారణ అధికారిగా జెడ్పి సీఈవో గౌతమ్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలో నీ మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న మేల్ నర్సులు, పిమెల్ నర్సులు, నర్సింగ్ సూపరిండెంట్ కళావతి మధ్యన కొద్ది రోజుల నుండి వాగ్వాదాలు, ఘర్షణలు నడుస్తున్నాయి. కాగా ఈ ఘర్షణలు చిలికి చిలికి గాలి వానలా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ,ఆసుపత్రి సూపరిండెంట్ సుమన్,,చివరికి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు ఫిర్యాదు తో పాటు, పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేయడంతో వీరి ఘర్షణ రోడ్డుపై పడడంతో ఇందులో ఎవరిది ఎంతవరకు తప్పులు ఉన్నాయో, ఎవరిపై చర్యలు తీసుకుంటారో నని పలువురు వేచి చూస్తున్నారు.కాగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూరు క్యాంపు లో గల మాతా శిశువు ఆరోగ్య కేంద్రంలో ఆడ నర్సులు ,మగ నర్సులు, నర్సింగ్ సూపరెండెంట్ కళావతి మధ్య గత కొద్ది రోజుల నుండి పలు విషయాలలో ఘర్షణలు జరుగుతున్నాయి.దీంతో ఆసుపత్రిలో పనిచేస్తున్న మేల్ నర్సులు , ఫిమేల్ నర్సులు, నర్సింగ్ సూపర్డెంట్ కళావతి మధ్య డ్యూటీలో విషయంలో రోగుల చికిత్స ల విషయం తో పాటు కొన్ని ఇతర విషయాలలో బేధాభిప్రాయాలు వచ్చినట్లు దీంతో నర్సింగ్ సూపర్డెంట్ కళావతి మేల్ నర్సులు హాస్పిటల్ గదులలో మద్యం సేవిస్తున్నారని, సిగరెట్లు తాగుతున్నారని నిబంధనలను వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని 15 మంది మేల్ నర్సులను ఆస్పత్రి సూపరిండెంట్ సుమన్ అనుమతితో జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ లో గల జిల్లా ఆసుపత్రికి పంపించారు. ఈ విషయం తెలిసిన కొందరు మేల్ నర్సులు నర్సింగ్ సూపర్డెంట్ కళావతి పై అగ్రహం వ్యక్తం చేసి గదిలోకి వచ్చి తనను అసభ్య పదజాలంతో దూషించారని కలెక్టర్ కు , ఎమ్మెల్యే కు, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఈ విషయం తెలిసిన మేల్ ,ఫిమేల్ నర్సులు నర్సింగ్ సూపర్డెంట్ కళావతి అన్ని విధాలుగా వేధిస్తున్నదని ఆసుపత్రి సూపరిండెంట్ సుమన్ కు ఫిర్యాదు చేశారు . నర్సింగ్ సూపరిండెంట్ కళావతి కలెక్టర్ సత్యప్రసాద్ , ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం ఏమిటని ఏమైనా ఉంటే ఆసుపత్రి సూపరిండెంట్ మధ్యన మాట్లాడుకోవాలని మెల్ ,ఫిమేల్ నర్సులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారుఅలాగే మెల్ ,ఫిమేల్ నర్సులు నర్సింగ్ సూపర్డెంట్ కళావతి అనవసరంగా ఘర్షణ పడుతున్నదని మేము ఎలాంటి తప్పు చేయలేదని అంటూ ఆసుపత్రి సూపర్డెంట్ సుమన్ కు ఫిర్యాదు చేశారు.ఇట్టి విషయమై జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ జెడ్పి సీఈవో గౌతంరెడ్డినీ విచారణ అధికారిగా నియమించి మాత శిశువు ఆసుపత్రిలో మేల్ ,ఫిమేల్ నర్సులు ,నర్సింగ్ సూపర్డెంట్ కళావతి మధ్యన చోటు చేసుకున్న ఘర్షణ విజయాన్ని పూర్తిస్థాయిలో విచారించి నివేదిక అందజేయాలని ఆదేశించారు.దీంతో జడ్పీ సీఈఓ గౌతమ్ రెడ్డి మాతా శిశు ఆసుపత్రిలో ఉన్న వారితో పాటు, పలువురుని విచారిస్తున్నట్లు సమాచారం.ఇట్టి ఘర్షణ విషయంలో ఎవరిపై వేటు పడుతుందో నని పలువురు వేచి చూస్తున్నారు.

## రెవెన్యూ సదస్సులను
# సద్వినియోగం చేసుకోవాలి
### జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

వెల్గటూర్, ప్రభాతవార్త, జూన్ 04 :



భూ సమస్యలు ఉన్న వారు రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు అందజేసిన వెంటనే భూ సమస్యలు పరిష్కారం చేస్తామని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు. జూన్ 20 వరకు నిర్వహించే రెవెన్యూ సదస్సులలో భాగంగా వెల్గటూర్, ఎండపల్లి మండలంలోని మొక్కట్రావుపేట, గోడిశెలపేట గ్రామాలలో బుధవారం నిర్వహిస్తున్న భూ భారతిలో భూ సమస్యల పై రైతులు ఇచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ. ఈ రెవెన్యూ సదస్సులో భూ రికార్డులలో పేర్లు తప్పులు, భూమి విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వేనెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను ధృవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్‌బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించి భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపడుతారన్నారు. అదే విధంగా నిర్దేశిత గడువులోపు భూములు పరిష్కరిస్తారన్నారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తహాశీల్దార్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, ఆర్డీవో మధుసూదన్, వెల్గటూర్ తాసిల్దార్ ఆర్ శేఖర్, ఎండపల్లి ఇంచార్జ తాసిల్దార్ ఏ అనిల్ కుమార్, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు వేల ఎకరాల వరకు
# అరటి సాగు చేయాలి

**-ప్రభుత్వం నుండి సబ్సిడీ అందజేస్తాం**

**-శిక్షణ కొరకై మహారాష్ట్రకు రైతులను పంపిస్తాం**

**-జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రైతులు 2000 ఎకరాల వరకు జిల్లాలో అరటి సాగు చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారుఉద్యాన శాఖ ఆధ్వర్యంలో బుధవారం అరటి రైతులకు, వ్యాపారస్థులకు మధ్య సమావేశం ఏర్పాటు చేయనైనది. ఈ కార్యక్రమం లో ట్రేడర్స్ మాట్లాడుతూ అరటి కొనడానికి తాము సిద్ధంగా ఉన్నామని, రైతులు నాణ్యమైన ఉత్పత్తిని అందిస్తే ఎన్ని టన్నులైన కొనడానికి సిద్ధంగా ఉన్నామని, దేశంలో మహారాష్ట్ర లోని జల్గామ్ గ్రామంలో నాణ్యమైన అరటి పండిస్తున్నారని, విదేశాలకు ఎగుమతి అవుతుందని తెలిపారు.అరటి రైతులు మాట్లాడుతూ మార్కెట్ కి అనుగుణమైన రకం పండించడానికి తాము సిద్ధంగా ఉన్నామని, జల్గామ్ లోని అరటి రైతుల క్షేత్ర సందర్శన చేపట్టాలని తెలిపారు.జిల్లా ఉద్యాన అధికారి శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లో అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేసి కొత్త రైతులను అరటి పండించడానికి గుర్తిస్తామని, సాగు చేసే రైతులకు నాణ్యమైన ఉత్పత్తిని సాధించుడానికి ఎరువుల యాజమాన్యం మరియు సస్యరక్షణ చర్యలపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఉద్యాన శాఖ ద్వారా ఎకరానికి 16800/ సబ్సిడీ అందిస్తామని తెలిపారు.కలెక్టర్ మాట్లాడుతు కొంతమంది అరటి రైతులకు మహారాష్ట్ర లోని జల్గామ్ లో శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేస్తామని, జిల్లాలో 15002000 ఎకరాలలో అరటి సాగును పెంచాలని, ప్రభుత్వం ద్వారా రైతులకు సహాయం అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఉద్యాన అధికారి శ్రీ శ్యామ్ ప్రసాద్, ఉద్యాన అధికారులు, ఢిల్లీ, మహారాష్ట్ర, జగిత్యాల కు చెందిన అరటి ట్రేడర్స్, రైతులు పాల్గొన్నారు

